సోవియట్ కొమ్సొమోల్‌కి 70 ఏళ్ళు

వ్లదీమిర్ ఎగొరోవ్

సోవియట్
కామ్సొమోల్‌కి
70 ఏళ్ళు

వ్లదీమిర్ ఎగొరొవ్

సోవియట్ భూమి
ప్రచురణలు
1988

Seventy years of Soviet Komsomol

by

Vladimir Yegorov

(Telugu)

మూలపాఠం :
మాస్కోలోని నొవొస్తి వార్తా సంస్థది.

Published by A. N. Kazantsev at Soviet Nadu Office, 115, Theagaraya Road, Madras-600 017, for the Information Department of the USSR Embassy in India. Printed at Nagarjuna Enterprises, Vijayawada-520 004.

విషయ సూచిక

1. ప్రథములు వారే	....	6
2. మాకు వేరే యితర కార్యక్రమం ఏదీ వుండజాలదు	....	9
3. సోవియట్ ప్రభుత్వం వర్ధిల్లాలి	....	13
4. యువజన సంఘాల కర్తవ్యాలు	....	16
5. కాలం, పురోగమనం	....	21
6. గ్రామీణ ప్రాంతాల్లో నూతన జీవితం కోసం	....	26
7. సాంస్కృతిక విప్లవ అగ్రభాగాన	....	30
8. దేశభక్త మహా యుద్ధ రంగాల్లో	....	34
9. పునరుజ్జీవనం	....	38
10. కొత్త భూముల అభివృద్ధి	....	42
11. ఈనాటి కొమ్సొమోల్	....	45
12. కొమ్సొమోల్, పెరిస్త్రోయిక	....	47

1918 అక్టోబర్ 29 వ తేదీన జరిగిన తొలి అఖిల యూనియన్ కార్మిక, కర్షక యువజన లీగ్‌ల మహాసభలో కామ్సొమోల్-రష్యన్ యువ కమ్యూనిస్టు లీగ్ ఆవిర్భవించింది. ఈనాడు యీ సంస్థను అఖిల యూనియన్ లెనినిస్ట్ యువ కమ్యూనిస్ట్ లీగ్ అని పిలుస్తున్నారు.

విప్లవోద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక నూతన తరహా యువజన సంస్థ ఏర్పడింది. శ్రామికవర్గ స్వభావం, కమ్యూనిస్టు లక్ష్యాలు, సామూహిక సంస్థ సరళి గల ఒక స్వతంత్ర సంస్థ యిది.

ఏడు దశాబ్దాల చారిత్రక పథాన్ని యిది గడచి వచ్చింది. తొలి కామ్సొమోల్ సభ్యులు ఓనమాలు నేర్చుకుంటే యీనాటి కామ్సొమోల్ సభ్యులు పెర్సనల్ కంప్యూటర్లలో ప్రావీణ్యం సంపాదిస్తున్నారు; తొలి కామ్సొమోల్ సభ్యులు చినిగి పోయిన సైనికుల కోట్లు తొడుక్కుంటే యీనాటి సభ్యులు రోదసి దుస్తులు ధరిస్తున్నారు. తొలి కామ్సొమోల్ సభ్యులు తుపాకీ ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నారు, యీనాటి సభ్యులు ఆధునిక మిస్సైల్ వ్యవస్థను ఉపయోగించడం నేర్చుకుంటున్నారు. తొలి సభ్యులు పారలు, పలుగులు పుచ్చుకుని పనిచేస్తే యీనాటి సభ్యులు పారిశ్రామిక రోబోట్లను పని చేయిస్తున్నారు.

రష్యా యువ కార్మిక, కర్షక సంఘాలలో 1918 నాటికి 22 వేలమంది యువజనులు వుండేవారు. తొలి అఖిల యూనియన్ మహాసభలో ముగ్గురు ప్రతినిధులమధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగింది: "40 సంవత్సరాల్లో యీ సంఘంలో ఎంతమంది వుంటారు? "లక్షమంది" అని ఒకరు, "పది లక్షలమంది" అని మరొకరు చెప్పారు. "పది లక్షలమంది చాలా ఎక్కువ" అని మరొకరు సందేహం వెలిబుచ్చారు. "బహుశా 3 లక్షల మంది వుంటారు." కేవలం 9 సంవత్సరాల అనంతరం కామ్సొమోల్‌లో 90 లక్షల మంది సభ్యులున్నారు. ఈనాడు దీని శ్రేణుల్లో 42 మిలియన్‌ల మంది యువజనులు వున్నారు. ఈనాడు అన్ని తరాలకు చెందిన 180 మిలియన్ సోవియట్ పౌరులు ఒకనాడు కామ్సొమోల్‌లో క్రియాశీల కార్యకర్తలే.

పరిశ్రమలు, వ్యవసాయం, విజ్ఞానశాస్త్రం, సంస్కృతి, విద్య, క్రీడలు అభివృద్ధి చెందడానికి, దేశ రక్షణ సామర్థ్యం పటిష్టం చెందడానికి కామ్సొమోల్ సభ్యులు ఎంతో ముఖ్య దోహదం కూర్చారు. యువజనులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలగా, సోషలిజం, కమ్యూనిజం ఆదర్శాలకు కట్టుబడి వుండే యువజను

లను ప్రబుద్ధం చేసే పాఠశాలగా కొమ్సొమోల్ వుంటూ వచ్చింది, యీనాడూ అలానే వుంది.

కొమ్సొమోల్ చరిత్ర లెనిన్ పార్టీ, కార్మిక వర్గం, రైతాంగం, సోవియట్ మేధావివర్గం జీవిత చరిత్రలో ఒక భాగం; కొమ్సొమోల్ శ్రేణుల్లో కమ్యూనిజం గురించి నేర్చుకుని, మహత్తర విప్లవ ఆశయం గురించి తెలుసుకున్న ప్రతి వ్యక్తి జీవిత చరిత్రలో ఒక భాగం. ఆ ఆదర్శాల పట్ల అన్ని తరాలకు చెందిన కొమ్సొమోల్ సభ్యుల అచంచల విధేయతను కొమ్సొమోల్ చరిత్ర తెలియజేస్తుంది. సామ్రాజ్యవాదం, అంతర్జాతీయ అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగాను, శాంతి, జాతీయ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం కోసమూ శక్తివంచన లేకుండా జరిపే పోరాటంలో ప్రపంచమంతటాగల యువజనులను సమైక్యపర్చే ఆశయానికి కొమ్సొమోల్, సోవియట్ యువజనులు గొప్ప దోహదం కూర్చుతున్నారు. 12 వ ప్రపంచ యువజన, విద్యార్థి ఉత్సవం (1985) యీ ఐక్యతకు ఒక ప్రస్ఫుట దృష్టాంతం. ఏ చరిత్రకైనా పూర్వ చరిత్ర వుంటుంది. కొమ్సొమోల్ ఎలా ప్రారంభమైంది?

ప్రథములు వారే

1917 ఫిబ్రవరిలో రష్యాలో ఒక బూర్జువా-ప్రజాతంత్ర విప్లవం సంభవించింది. జార్ ప్రభుత్వం పతనమైంది. అధికారం బూర్జువా తాత్కాలిక ప్రభుత్వం చేతుల్లోకి మారింది; ఇది జాతీయ వ్యతిరేక విధానాన్ని అనుసరించింది. 1914లో ప్రారంభమైన సామ్రాజ్యవాద యుద్ధంలోకి రష్యాను యిది నెట్టింది; దొంగ ఆశలు పెట్టి కార్మికులను మోసపుచ్చింది. ముఖ్యమైన ప్రజాతంత్ర పరివర్తనలు గ్రామీణ ప్రాంతాల్లో రాలేదు. జాతుల సమస్య అపరిష్కృతంగానే వుండిపోయింది. దేశం మరింత ధ్వంసమైంది; దేశమంతటా కరువు చెలరేగింది.

ఇటువంటి పరిస్థితుల్లో బోల్షివిక్ పార్టీ[1] సోషలిస్టు విప్లవాన్ని అమలు జరిపే లక్ష్యంగల తన పంథాను ప్రకటించింది : "సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి" అని లెనిన్ ఫిన్లాండ్ నుంచి తిరిగివచ్చిన తర్వాత పెత్రొగ్రాడ్‌లోని (ఇప్పుడు లెనిన్‌గ్రాడ్) ఫిన్లాండ్ స్టేషన్ తన ప్రసంగాన్ని ముగిస్తూ యిలా నివేదించారు.

---

1. బోల్షివిక్కులు : దీక్షగల మార్క్సిస్టులు. లెనినిస్టులు అయిన రష్యన్ కమ్యూనిస్టులు. పార్టీ 2 వ మహాసభలో లెనిన్ అనుచరులకు పార్టీ కేంద్ర పదవులకు జరిగిన ఎన్నికలలో మెజారిటీ వచ్చిన తర్వాత వారికి యీపేరు వచ్చింది (బోల్షిన్‌స్త్వొ అనే రష్యన్ మాట నుంచి బోల్షివిక్ వచ్చింది. దీని అర్థం మెజారిటీ)

సోషలిస్టు విప్లవానికి దారితీసిన కాలంలో అత్యంత ప్రాముఖ్యంగల కర్తవ్యం పార్టీకి ఎదురైందని లెనిన్ ఉద్ఘాటించారు. "విస్తృత పీడిత ప్రజానీకాన్ని దేశ సైనిక రాజకీయ, ఆర్థిక నిధులను నిర్వహించగలిగే ఒక సంస్థగా రూపొందించడం" ఆ కర్తవ్యం.[1] యువజనులు కూడా విస్తృత సంఖ్యలో విప్లవ పోరాటంలో పాల్గొనేలా చూడడం కూడా యీ కర్తవ్యంలో భాగం.

బూర్జువా-ప్రజాతంత్ర విప్లవ విజయం యువ కార్మికుల జీవితాన్ని ఏమీ మార్చలేదు. లోగడ మాదిరిగానే వందల వేల సంఖ్యలో పిల్లలు, తరుణ వయస్కులు ఫ్యాక్టరీలలో, గనుల్లో, రవాణా సంస్థల్లో, చేతివస్తువులు తయారుచేసే వర్క్‌షాపుల్లో అమానుష పరిస్థితుల్లోనే పనిచేయసాగారు. వీరి వేతనాలు జార్ పాలనలో ఎంత తక్కువగా వుండేవో అంత తక్కువగానూ వున్నాయి.

ఫిబ్రవరి విప్లవంకూడా యువజనులకు రాజకీయ హక్కులను ప్రసాదించలేదు. లోగడవలనే 20 ఏళ్ళ లోపు యువ పౌరులకు ఓటు హక్కులేదు. మధ్య ఆసియాలోని రొస్తొవ్-ఆన్-దాన్ యువకార్మికుల సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని చదవగలిగిన 18—19 ఏళ్ళ వయస్సుగల మాకు యుద్ధరంగానికి పంపడానికి తగిన వయస్సు వుంది.... అలాంటి అప్పుడు ఎన్నికలలో పాల్గొనడానికి, వయోజన కార్మికుల మాదిరిగానే వేతనాలు పొందడానికి మేము తగినవారముకాదా?"

తమ ఆర్థిక, రాజకీయ హక్కులను పరిరక్షించుకొనడానికి జరిపే పోరాటంలో, యువజనులకు బోల్షివిక్ పార్టీనుంచి తోడ్పాటు లభించేది. సమైక్యం కావడానికి యువజనులు చేసే ప్రతి ప్రయత్నాన్ని యిది బలపరిచింది. తాము సొంతంగా ఒక విప్లవసంస్థను ఏర్పాటు చేయడంలో సాయపడింది.

యువజనులు లెనిన్ పార్టీని క్రియాశీలంగా బలపరిచారు. విప్లవాన్ని కొనసాగించడానికి, దోపిడీదార్లను నిర్మూలించడానికి, కార్మికవర్గాన్ని, దారిద్ర్యంతో సతమతమవుతున్న రైతాంగాన్ని విముక్తి చేయడానికి ఒక్క బోల్షివిక్కుల వద్ద నిర్దిష్ట కార్యక్రమం వుందని యువజనులు గ్రహించారు. 18 ఏళ్ళకే పౌరులకు ఓటు హక్కు యివ్వాలని, చిన్నపిల్లల చేత పని చేయించడాన్ని నిషేధించాలని, తరుణ వయస్కులకు 6 గంటల పని దినాన్ని ఏర్పాటు చేయాలని, సమానమైన పనికి సమానమైన వేతనం యివ్వాలని, యువజనులకు యింకా యితర ఆర్థిక, రాజకీయ హక్కులు యివ్వాలని డిమాండ్ చేసింది ఒక్క లెనిన్ పార్టీ మాత్రమే.

ఏర్పాటు చేసిన యువజన సంస్థల గురించి ఆ కాలంలో వివిధ అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. అవి యువజనులకు ప్రాతినిధ్యం వహించేవిగా వుండాలని,

---

1. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 23, పుట 331

పార్టీకి నాయక పాత్ర వుండకూడదని కొంతమంది వాదించారు. కొంతమంది దీనికి భిన్నంగా పేర్కొన్నారు. పార్టీలోనే ఒక యువజన విభాగాన్ని నెలకొల్పాలని సూచించారు. ఒక సమావేశంలో లెనిన్ యీ దిగువ భావాన్ని ముందుకు తీసుకు వచ్చారు : "యువజన సంఘం ఒక స్వతంత్ర సంస్థగా వుండాలి; అది తన వ్యవహారాలను తానే చక్కదిద్దుకోవాలి; అయితే పార్టీ సాధారణ డిక్రీలు దీనికి మార్గదర్శకంగా వుండాలి...." యువజన సంఘానికి వ్యవస్థాత్మక స్వాతంత్ర్యాన్ని కోరుకోవాలి.... ఎందుకంటే వారికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేకపోతే యువజనులు తమ మధ్య వున్న ఉత్తమ సోషలిస్టులకు శిక్షణ యివ్వలేరు; లేదా సోషలిజాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి సమాయత్తం కాలేరు."[1]

....1917 ఆకురాలు కాలంలో రష్యాలో విప్లవ పరిస్థితులు ఏర్పడ్డాయి. 6 వ మహాసభ నిర్ణయానుసారం బోల్షివిక్ పార్టీ సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు జరిపింది. చారిత్రకంగా అత్యంత ముఖ్యమైన ఆ ఘటనలో యువజనులు పాల్గొనడం అత్యంత ప్రాధాన్యంగల ఘటన అని లెనిన్ ఉద్ఘాటించారు. ఆయన యిలా అన్నారు : "అత్యంత కృత నిశ్చయంగల వారు (మన 'దాడి దళాలు', యువ కార్మికులు, ఉత్తమ నావికులు) చిన్న చిన్న దళాలుగా ఏర్పడి ముఖ్యమైన స్థానాల్లో వుండాలి; అన్ని ముఖ్యమైన చర్యల్లోనూ పాల్గొనాలి..."[2]

అక్టోబర్ విప్లవ సమయంలో అధిక సంఖ్యలో యువ కార్మికులు రెడ్ గార్డ్స్ శ్రేణుల్లో చేరారు.[3] 23 ఏళ్ళ లోపుగల యువ కార్మికులు రెడ్ గార్డ్స్ సభ్యుల్లో 54.6 శాతం మంది వున్నారు.

అక్టోబర్ 24-25 తేదీ రాత్రి విప్లవం సంభవించగానే, పెట్రోగ్రాడ్‌కు చెందిన యువరెడ్‌గార్డ్ సభ్యులు అత్యంత కీలకమైన, ప్రమాదభరితమైన ప్రదేశాల్లో పోరాడారు. సెంట్రల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని స్వాధీనం చేసుకోవడంలో, యింకా యితర కీలక ప్రదేశాలను స్వాధీనం చేసుకోవడంలో వీరు పాల్గొన్నారు.[4] యువ మాస్కోవాసులు కూడా ఎంతో సాహసవంతంగా పోరాడారు: బారకాసులవద్ద యువ సైన్యాలు, నర్సులుగా పనిచేసిన బాలికలు, యువతులు గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేశారు; విప్లవ

---

1. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 23, పుట 64.
2. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 26, పుట 180.
3. రెడ్ గార్డ్లు :- 1917 సోషలిస్టు విప్లవం సమయంలో, అంతర్యుద్ధ ఆరంభంలో ఏర్పడిన శ్రామిక సాయుధబృందాలు 1918లో రెడ్ గార్డ్లు ఎర్రసైన్యంలో భాగమయ్యాయి.
4. వింటర్ పాలెస్ — 1917 లో తాత్కాలిక ప్రభుత్వం

కేంద్ర కార్యాలయం అప్పగించిన కర్తవ్యాలను తరుణ వయస్కులైన స్కౌట్లు, సిగ్నలర్లు ఎంతో ధైర్య సాహసాలతో నిర్వర్తించారు.

సోవియట్ ప్రభుత్వ స్థాపన కోసం జరిగిన తొలి పోరాటాల్లో యువజనులు సోషలిస్టు విప్లవంపట్ల అచంచలమైన విధేయత కనపర్చారు.

"మాకు వేరే యితర కార్యక్రమం ఏదీ వుండజాలదు"

అక్టోబర్ మహత్తర విప్లవ రష్యా యువతరం భవితవ్యం పైన గొప్ప ప్రభావాన్ని ప్రసరింపజేసింది. జార్ పాలన నుంచి, తాత్కాలిక ప్రభుత్వం నుంచి పొంద లేని హక్కులను వీరికి సోవియట్ ప్రభుత్వం సోషలిస్టు విప్లవం వచ్చిన వెంటనే సమకూర్చిపెట్టింది. సోవియట్ ప్రభుత్వం జారీచేసిన డిక్రీలు 18 ఏళ్లు అంతకుమించిన శ్రామిక యువజను లందరికీ ఓటు హక్కు, ప్రభుత్వ విభాగాలకు ఎన్నిక అయే హక్కు కల్పించాయి. కార్మికుల పిల్లలు తమకు నచ్చిన ఏ విద్యా సంస్థకైనా హాజరు కావచ్చు; ఉచిత విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. యువజనులకు శ్రామిక సంరక్షణ నిబంధనలు, ప్రభుత్వ ద్రవ్య సహాయంతో వృత్తి శిక్షణను ప్రవేశపెట్టారు. పిల్లలచేత పని చేయించడాన్ని నిషేధించారు. తరుణ వయస్కులకు ఆరు గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టారు; అయినా వీరికి 8 గంటల పనిదినానికి వచ్చే వేతనాలను యివ్వాలని నిర్ణయించారు.

కొమ్సొమోల్ తొలి సభ్యులలో ఒకరైన రిమ్మా యురొవ్స్కాయ యిలా జ్ఞాపకం చేసుకున్నారు. "మేము యింతవరకూ ఎటువంటి వ్యవస్థాత్మక పద్ధతులను రూపొందించలేదు; ఎటువంటి పథకాలూ లేవు. అయితే యువజనులకు వుండే ఉత్సాహం మాలో వుంది. విప్లవం సంభవిస్తున్నప్పుడు మేము వెనుక నిలబడి, ప్రేక్షకులుగా వుండిపోలేము. ఏదో సృష్టించాలని, ఏవేవో నేర్చుకోవాలని, పెద్దలకు సాయపడాలనీ మేము వువ్విళ్ళూరుతుండే వాళ్ళం."

విప్లవ యువజన సంస్థల సభ్యులు వాడకం సరకుల ఉత్పత్తిని పెంచడానికి క్రమశిక్షణను పటిష్ఠం చేయడానికి, యువ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించడానికి, వారి శ్రమను మరింత ఫలప్రదం చేయడానికి ఎంతో కష్టపడి పని చేశారు.

యువ రైతాంగ సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో నూతన జీవితాన్ని పెంపొందించడంలో క్రియాశీల పాత్ర వహించారు.

ఆ రోజుల్లో నూతన కర్తవ్యాలకు అవసరమైన దేమిటో నిర్ధారించడం సాధ్యమయ్యేదికాదు; పొరపాట్లు జరిగేవి. అప్పుడప్పుడు చర్యలు చాలా తీవ్రంగా వుండేవి. ఉదాహరణకు ఉపాధ్యాయుని పాత్రను తోసిపుచ్చుతూ పాఠశాల వ్యవస్థనే అంతరింపజేయాలని కొంతమంది వాదించారు. ఇతరులు "ప్రత్యేకంగా ఎంపిక చేసిన అగ్ర విప్లవ

కారుకులతో" మాత్రమే యువజన సంస్థలను ఏర్పాటుచేయడానికి శ్రమపడ్డారు. కాలం గడిచేకొద్దీ తప్పులను సరిదిద్దుకోవడం జరిగింది. ఆ రోజుల్లో తొందరపాటుతో చేసిన నిర్ణయాలకు ఒకే ఒక కారణం చెప్పడం జరిగేది. అది ఒక నూతన, స్వేచ్ఛా, సుఖమయ జీవితాన్ని నిర్మించాలన్నదే ఏకైక లక్ష్యంగా వుండేది.

రష్యన్ బూర్జువావర్గం, భూస్వాములు, విదేశీ పెట్టుబడిదారులు మాత్రం యీ నూతన జీవిత నిర్మాణాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నించారు. సోషలిస్టు విప్లవ విజయాన్ని తోసిపుచ్చుతూ, ప్రపంచ తొట్ట తొలి కార్మిక, కర్షక ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటించారు. రష్యాలో అంతర్యుద్ధం ప్రారంభమైంది. సోవియట్ రష్యాపై 14 పెట్టుబడిదారీ దేశాలు విరుచుకుపడ్డాయి. ఇందులో ఇంగ్లాండ్, ఫ్రాన్స్- అమెరికా ప్రధాన పాత్ర వహించాయి.

ఆ గడ్డు పరిస్థితుల్లో, యువజన సమావేశాల ఎజెండాలో సైనిక శిక్షణ ప్రధానంగా వుండేది. యువజన వార్తా పత్రికలు, వార్తా పత్రికలు యీ సమస్యను ముఖ్యంగా చర్చిస్తుండేవి. ఉదాహరణకు, *యువశ్రామికుడు* అను పత్రిక, యుద్ధరంగం వెనుకవున్న యువ కార్మికులకు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఒక శక్తివంతమైన, రాజకీయంగా చైతన్యవంతమైన సైన్యాన్ని వ్యవస్థీకరించేలా అనుభవజ్ఞులైన కామ్రేడ్లకు సాయపడాలని పేర్కొంది. అవసరం వచ్చినప్పుడు యీ సైన్యం యుద్ధభూమికి వెళ్ళి అక్కడ పోరాడుతున్నవారికి సాయపడుతుందని తెలియజేసింది. ఆయుధాలు వుపయోగించడం అందరికీ తెలిసినప్పుడు యిది సాధ్యమవుతుంది. శ్రామిక యువజన సంఘాల సభ్యులంతా సైనికశిక్షణ పొందారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రదేశాలలో ఫ్యాక్టరీలలో, ప్రాంతీయ కమిటీల కేంద్ర కార్యాలయాల్లో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఒక్క 1918 లోనే యువజన కార్మిక సంఘాలు తమ సభ్యులను అంతర్యుద్ధం సాగుతున్న ప్రాంతాలకు పంపాయి.

రష్యాలో యువ విప్లవోద్యమం 1918 ఆకురాలు కాలంలోకూడా కొనసాగింది. ఉద్యమంలో అగ్రభాగాన వున్న యువ కార్మికులతో బాటు, యువ రైతాంగం, ప్రతిభావంతులైన విద్యార్థులు ఎంతో క్రియాశీలంగా పనిచేయసాగారు. వందల సంఖ్యలో నూతన బృందాలు, సంఘాలు, సంస్థలు ఏర్పడ్డాయి. సోవియ్యట్ రష్యా యువజనోద్యమానికి పూర్తిగా ఒక నూతన కర్తవ్యం ఎదురైంది : అది ఒక ఏకీకృత అఖిల రష్యా యువ కార్మిక, కర్షక సంఘాన్ని ఏర్పాటుచేయడం.

1918 వేసవిలో, తొలి అఖిల రష్యా యువ కార్మిక, కర్షక సంఘాల మహాసభకు సన్నాహాలు జరపడానికి ఒక బ్యూరో ఏర్పడింది. ఆ బ్యూరో "యువజన సంఘాలకు ఒక విజ్ఞప్తిని" జారీచేసింది. ఆ విజ్ఞప్తిలో యిలా వుంది : "విప్లవారంభం

నుంచి యువజనులంతా కనపరుస్తున్న విప్లవోత్సాహం మూలంగా వారికి సోషలిజం కోసం పోరాటం జరుపుతున్నవారు కూడా మిత్రులయ్యారు. రాజీ కుదుర్చుకోవాలని వాదించిన వారి పక్షాన మేము నిలవలేదు. మేము పోరాట యోధులం....భీకర పోరాటానికి మేము భయపడము. మధ్యేమార్గం ఏదీ లేదు. మేము అనుసరించేది ఒకే ఒక మార్గం. అది సోషలిజానికి బాట."

ఈ విజ్ఞప్తిపట్ల యువజనులందరి మద్దతు వ్యక్తమైంది. ప్రతిచోటా మహాసభకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి; పారిశ్రామిక కేంద్రాలకు చెందిన యువజన సంఘాలకు, చిన్న పట్టణాలకు, ఫ్యాక్టరీ టౌన్‌లకు, గ్రామాలకు చెందిన యువజన సంఘాలకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొనడానికి స్థానికంగా సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో అనేక సంస్థలు కమ్యూనిస్టు యువజన సంఘాలుగా తమ పేరు మార్చుకున్నాయి. భావి అఖిల రష్యా లీగ్‌కు కూడా యిదే పేరు వుంటుందని భావించారు.

లీగ్‌కు 'కమ్యూనిస్టు' అని పేరు పెట్టుకొనడానికి ఎంతో ప్రాధాన్యం వుంది. ఈ పేరు దాని ప్రధాన కర్తవ్యాన్ని నిర్దేశిస్తోంది: యువజనులను కమ్యూనిస్టులుగా ప్రబుద్ధం చేయడం; సోషలిజం, కమ్యూనిజం నిర్మాణంలో విస్తృతంగా యువజనులను ఆకర్షించడం.

అఖిల రష్యా కార్మిక, కర్షక యువజన లీగ్‌ల మహాసభ 1918 అక్టోబర్ 29 న మాస్కోలో ప్రారంభమైంది. లీగ్‌లుగా ఏర్పడిన 2 వేల మంది యువజనులకు ప్రాతినిధ్యం వహిస్తూ 195 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆ మహాసభలో లెనిన్ ప్రసంగిస్తారని ప్రతినిధులు ఎంతో ఆశపడ్డారు. కానీ అది అసాధ్యమైంది. లెనిన్ గాయపడ్డారు[1] యింకా పూర్తిగా కోలుకోలేదు; ఆయన వైద్యులు బహిరంగసభల్లో ప్రసంగించడం నిషేధించారు. అయినా లెనిన్ మహాసభ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నవంబర్ 4 వ తేదీన మహాసభ ప్రతినిధివర్గం లెనిన్‌ను కలుసుకుంది. యువజన సంఘాల కార్యకలాపాలపట్ల లెనిన్ ఎంతో ఆసక్తి కనపరిచారని, వారి సమస్యల గురించి తెలుసుకున్నారని, వారి పోరాటాల గురించి, పని గురించి తెలుసుకున్నారని ఆ సమావేశానికి హాజరైనవారు చెప్పారు. తమ శ్రమ

---

1. 1918 ఆగస్టు 30 వ తేదీన, పెట్టీబూర్జువా సోషలిస్టు రివల్యూషనరీ పార్టీకి చెందిన ఎఫ్. కాప్లాన్ అనే టెర్రరిస్టు లెనిన్‌ను తుపాకితో కాల్చి తీవ్రంగా గాయపర్చాడు. 1917 లో ఆ పార్టీ ప్రతీఘాత విప్లవ శక్తులతోచేరి సోవియట్ వ్యతిరేక విద్రోహ కార్యకలాపాల్లో పాల్గొంది

ఉత్పాదకత పెంచే కృషిలో యువ ఫ్యాక్టరీ కార్మికులు ఎలా పాల్గొంటున్నారు? యువ రైతులు ఎలా చదువుకుంటున్నారు? నిరక్షరాస్యత నిర్మూలన ఉద్యమంలో లీగ్ సభ్యులు ఎలా సాయపడుతున్నారు? యువజనులకు సైనిక శిక్షణ లభిస్తోందా? యుద్ధ రంగానికి వెళ్ళినవారితో యువజన సంస్థలు సంబంధాలను నెరపుతున్నాయా? రెడ్‌గార్డ్ సభ్యుల కుటుంబాలకు యివి సాయపడుతున్నాయా? భావి యువజన సంస్థ పేరు విషయంలో (కొంతమంది "కమ్యూనిస్టు" అని పిలవాలని సూచించారు; మరికొంత మంది 'శ్రామిక యువజన సంస్థ' అని సూచించారు) చర్చ జరిగిందని కొంతమంది లెనిన్‌కు చెప్పగానే ఆయన యిలా అన్నారు: ఇక్కడ ముఖ్యమైనది పేరుగాని మీరు ఉపయోగించే మాటలుగానీ కావు; మీ కార్యకలాపాల్లో కమ్యూనిస్టులుగా వ్యవహరించడం.'

మహాసభ తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. యువజన కార్మిక, కర్షక సంఘాలను ఏకైక సంస్థగా మార్చింది; కేంద్ర కమిటీ దీనిని పర్యవేక్షిస్తుంటుంది. లీగ్ కార్యక్రమాన్ని, నిబంధనలను మహాసభలో ఆమోదించారు; దీని రాజకీయ వేదికను రూపొందించారు. ఈ సమస్యలపై నివేదికలో మహాసభ యువ నిర్వాహకులు యిలా ప్రకటించారు: "కమ్యూనిజం మినహా మనకు మరో కార్యక్రమం ఏదీ వుండ జాలదు".

ఈ విధంగా చరిత్రలో ఒక నూతన తరహా యువజన సంస్థ — స్వభావంలో వర్గ, శ్రామికసంస్థ, లక్ష్యాలతో ఒక కమ్యూనిస్టు సంస్థ, నిర్మాణ స్వరూపంలో పని తీరులో ఒక స్వతంత్రసంస్థ—ఆవిర్భవించింది. ఆనాటినుంచి 1918 అక్టోబరు 29 వ తేదీ—యువజన కార్మిక, కర్షక సంఘాల అఖిల యూనియన్ కాంగ్రెస్ ప్రారంభమైన రోజు—కామ్సొమోల్ ఆవిర్భావ దినంగా పరిగణించడమైంది.

రష్యన్ యువ కమ్యూనిస్టు లీగ్‌గా (ఆర్‌వైసియల్) యీ సంస్థకు పేరు పెట్టాలని మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. "రష్యన్" అన్నమాట సోవియట్ రష్యాలో అన్ని సంస్థల ఏకతకు ప్రతీక. దీనిని "కమ్యూనిస్టు" అని పిలవడానికి కారణం కమ్యూనిస్టు పార్టీతో ఒక ఏకైక, అఖండ వేదిక ప్రాతిపదికపై యిది ఏర్పడింది కనుక. దీనిని "యువజనసంఘం" అని పిలవడానికి కారణం యిది స్వయంపాలిత, స్వతంత్ర, స్వయంపాలనగల యువజనుల సామూహిక సంస్థ కనుక.

దీని ప్రస్తుత నామధేయం — అఖిల యూనియన్ యువ కమ్యూనిస్టు లీగ్— కామ్సొమోల్‌కు యివ్వడం జరిగింది. విప్లవ నాయకుడు, కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ రాజ్య వ్యవస్థాపకుని మరణానంతరం 1924 లో ఆర్‌వైసియల్ 6 వ మహాసభలో దీనికి "లెనినిస్ట్" అన్న పదాన్ని చేర్చడం జరిగింది.

1926 వసంతకాలంలో జరిగిన ఏడవ మహాసభలో యీ పేరులో "అఖిల రష్యన్" అనే పదానికి బదులు 'అఖిల యూనియన్' అనే పదాన్ని కామ్సొమోల్ చేర్చింది. ఈ విధంగా, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్యలో యువజనులందరినీ సమైక్యంచేసే సంస్థగా కామ్సొమోల్ తన బహుళ-జాతి స్వభావాన్ని చాటి చెప్పింది.

"సోవియట్ ప్రభుత్వం వర్ధిల్లాలి"

తరుణ సోవియట్ రిపబ్లిక్‌కు తీవ్రమైన ప్రమాదం ఎదురవుతున్న తరుణంలో కామ్సొమోల్ ఆవిర్భవించింది. పదవీచ్యుతులైన పెట్టుబడిదారులు, భూస్వాములు, జారిస్టు సైనికాధికారులు, అధికారులు, కులక్కులు[1] ఒకటై ప్రపంచ తొట్టతొలి కార్మిక రాజ్యంపై కత్తులు దూశారు. ఇంగ్లాండు, ఫ్రాన్స్ అమెరికా, జపాన్ యింకా అనేక యితర సామ్రాజ్యవాద ప్రభుత్వాలు వీటిని బలపరిచాయి. అధికారాన్ని హస్తగతం చేసుకుని, అక్టోబర్ విప్లవ సమయంలో కార్మికులు, కర్షకులు సాధించిన విజయాలను వమ్ముచేయాలన్న దృష్టితో విప్లవ ప్రతీఘాతశక్తులు సోవియట్ రిపబ్లిక్కులో రక్తాన్ని చిందించారు.

ఆ గడ్డు రోజుల్లో లెనిన్ ఎలుగెత్తిచాటిన వాణి నలుదిశలా మార్మోగింది: "సోషలిస్టు మాతృదేశం ఆపదలో వుంది!" యావద్దేశం ఒకేతాటిపై నిలిచింది. ఏకైక సైనిక శిబిరంగా రూపొందింది. కామ్సొమోల్ తొలి మహాసభలో ఆమోదించిన తీర్మానం ఒక ప్రతినలా ప్రతిధ్వనించింది: "ప్రపంచ వ్యాపిత ప్రతీఘాత విప్లవానికి మా వద్ద నుంచి గట్టి ప్రతిఘటన ఎదురవుతుంది. మా విప్లవ స్ఫూర్తిని అంతటినీ మా యువశక్తి నంతటినీ వెచ్చించి పోరాడుతాం.... కడపటి, నిర్ణయాత్మకమైన పోరాటం సమీపిస్తోంది. ఒక్క అడుగు కూడా వెనక్కు వేసేదిలేదు.... సోవియట్ ప్రభుత్వం వర్ధిల్లాలి."

అనేక కామ్సొమోల్ ప్రాంతీయ కమిటీల కార్యాలయాల్లో అంటించిన పోస్టర్లలో యిలా వుంది: "కామ్రేడ్స్! మీకు తుపాకులు వుపయోగించటం ఎలానో తెలుసా? రైఫిల్‌లో తూటాలు నింపగలరా? మర తుపాకిని, హేండ్ గ్రనేడ్‌ను ఉపయోగించగలరా? ఉపయోగించటం తెలియకపోతే వెంటనే మీ స్థానిక కమిటీ కార్యాలయానికి వెళ్ళి శిక్షణకోసం దరఖాస్తు పెట్టుకోండి. రష్యన్ యువ కమ్యూ

---

1. కులక్కులు - గ్రామీణ బూర్జువావర్గం - తమ పొలాల్ని, సామాన్య వ్యవసాయ కార్మికులకు కౌలుకిచ్చి కూలి చాకిరీ చేయించుకొనేవర్గం. అక్టోబర్ సోషలిస్టు విప్లవం తర్వాత కులక్కులు సోవియట్ ప్రభుత్వంపై పోరాటం జరిపారు.

నిస్టు లీగ్ సభ్యుడు ప్రతి ఒక్కరూ పూర్తిగా ఆయుధులై వుండాలి: సోషలిజం ఆశయాన్ని పరిరక్షించడానికి సర్వసన్నద్ధంగా వుండాలి."

1919 వసంతకాలంలో సామ్రాజ్యవాద శక్తుల తోడ్పాటుతో విప్లవ ప్రతీఘాతశక్తులు సోషలిస్టు రిపబ్లిక్‌పై పాశవికంగా దాడులు జరిపాయి. యుద్ధ రంగం 8 వేల కిలోమీటర్లు. ఎడ్మిరల్ అలగ్జాండర్ కొల్చాక్ నాయకత్వంలో మూడు లక్షలమంది వైట్ గార్డులు విప్లవ ప్రతీఘాతశక్తుల దాడి దళం.[1] ఆ క్లిష్ట సమయంలో కొమ్సొమోల్ తొలి అఖిల రష్యన్ సైనిక సమీకరణను ప్రకటించింది. కొమ్సొమోల్ సభ్యులలో 20 శాతం మంది— 17 ఏళ్ళు అంతకు పైబడివుండి సైనికరంగానికి పనికివచ్చే శారీరక దారుఢ్యం గలవారు— యుద్ధరంగానికి వెళ్ళారు. వెనుక వుండిపోయిన కొమ్సొమోల్ సభ్యులు సైతం తాము కూడా సైన్యంలోనే చేరినట్టుగా భావించారు. సోవియట్ రిపబ్లిక్‌ను పరిరక్షించడానికి తరచుగా యావత్తు సంస్థలు యుద్ధరంగానికి కదిలి వెళ్ళాయి. కొమ్సొమోల్ కమిటీల కేంద్ర కార్యాలయ ద్వారాలమీద యీవిధంగా ప్రకటనలు వున్నాయి. "ప్రాంతీయ కమిటీ మూతపడింది. అందరూ యుద్ధరంగానికి వెళ్ళారు."

అంతర్యుద్ధం చెలరేగుతున్న రంగానికి వెళ్ళినవారిలో 13-14 ఏళ్ళ కుర్రవాళ్ళు కూడా ఉండేవారు. కానీ వారు తాము "17 ఏళ్ల పైబడిన వాళ్ళమని" చెప్పుకొనేవాళ్ళు కొంతమంది యిలా అబద్ధాలు చెప్పి డ్రాఫ్టు కమీషన్ వాళ్ళను మోసపుచ్చగలిగేవారు. ఈవిధంగానే 14 ఏళ్ళ పాఠశాల పిల్లవాడు ఆర్కాడీ గెయిదర్ యుద్ధ రంగానికి వెళ్ళగలిగాడు. ఈ పిల్లవాడే ప్రఖ్యాత సోవియట్ రచయిత ఆర్కాడీ గెయిదర్. ఆర్కాడీని సైనిక శిక్షణ తరగతులకు పంపారు. ఒక సంవత్సరం తర్వాత ఒక కంపెనీకి కమాండర్ అయ్యాడు. ఆ తర్వాత బెటాలియన్‌కు, ఆ తర్వాత రెజిమెంట్‌కు కమాండర్ అయ్యాడు. ఆ ఘటనలను జ్ఞాపకం చేసుకొంటూ గెయిదర్ యిలా రాశారు: "అప్పట్లో నేను చాలా చిన్నవాణ్ణి. తుపాకీ దట్టించి, గురిచూస్తూ యిలా అనుకునేవాణ్ణి. తుపాకీ వాళ్ళకి తిరిగియిచ్చేసి, వెళ్ళి హాయిగా లప్తా[2] ఆడుకుంటే ఎంత బాగుండును!"

బాలికలు కూడా బాలురతో సమానంగా పోరాడారు. వీరు వైద్య పరిచారకులుగానే కాక, యోధులుగా, స్కౌట్లుగా, సిగ్నలర్లుగా పనిచేశారు. వీరిలో చాలా

1. వైట్‌గార్డులు :- రష్యాలో బూర్జువా- భూస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు అంతర్యుద్ధంలో, విదేశ సైనిక జోక్యంలో (1918-1920) పోరాడిన సైనిక దళాల సభ్యులు.

2. లప్తా : ఒక రకమైన రష్యన్ బంతి ఆట.

మంది కమాండర్లు అయ్యారు. ఉదాహరణకు కొమ్సొమోల్ సభ్యురాలు లూద్మిలా మకియేనిస్కాయ ఒక సాయుధ రైలుకు కమాండర్‌గా పనిచేశారు. ఎలిజిబెత్ బర్స్కాయ ఒక మర తుపాకీ దళానికి కమాండర్‌గా పనిచేశారు.

1919 ఆకురాలు కాలంలో యుద్ధరంగం నుండి ఆందోళనకరమైన వార్తలు రాసాగాయి. జనరల్ డెనికిన్ ఆధ్వర్యంలో వైట్‌గార్డు దళం దక్షిణాది రష్యాలోని సుసంపన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకోగలిగింది. విప్లవ ప్రతిఘాత శక్తులు తరుణ సోవియట్ రిపబ్లిక్ రాజధాని మాస్కోను సమీపించసాగాయి. లెనిన్ పేర్కొన్నట్టుగా యిది "....సోషలిస్టు విప్లవానికి యిది అత్యంత క్లిష్ట సమయం"[1] ఆ రోజుల్లో లక్షమంది సభ్యులుగల కొమ్సొమోల్ ఉత్తమ ప్రతినిధులు ఆర్‌వైసిఎల్ 2 వ మహాసభలో పాల్గొనడానికి మాస్కో వచ్చారు. మహాసభ ప్రారంభమైన రోజు వార్తా పత్రిక ప్రావ్దా యిలా రాసింది. "లీగ్ సభ్యుల సాహసం, ధైర్యం, యువజనోత్సాహం దక్షిణాది యుద్ధ రంగానికి చాలా అవసరం. "దక్షిణాది యుద్ధ రంగానికి, డెనికిన్‌తో పోరాటానికి కదలండి" అని రష్యాలోని కమ్యూనిస్టు యువజను లందరికీ విజ్ఞప్తి చేయాలి."

రిపబ్లిక్ రక్షణార్థం ఆర్‌వైసిఎల్ సభ్యులను రెండవసారి సైన్యంలో చేర్చుకునే కార్యక్రమాన్ని చేపట్టాలని మహాసభ తీర్మానించింది.

లీగ్ సభ్యుల్లో సైన్యంలో చేరడానికి తగిన శరీర దారుఢ్యం వున్నవారంతా సైన్యంలో చేరవలసిందిగా దక్షిణాది రాష్ట్రాల కొమ్సొమోల్ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. ఇతర ప్రాంతాల వారు తమ సభ్యుల్లో మూడోవంతు మందిని యుద్ధరంగానికి పంపడానికి నిర్ణయించాయి. యువజనుల్లో విప్లవ సరళి ఎంత బలీయంగా వుండేదంటే చాలామంది కొమ్సొమోల్ సభ్యులు తమ సంస్థలకు తెలియకుండా రహస్యంగా యుద్ధరంగానికి వెళ్ళేవారు. పార్టీ కేంద్ర కమిటీ యుద్ధరంగానికి వెళ్ళే యువజనుల ప్రవాహాన్ని ఆపవలసి వచ్చేది. ఆ రోజుల్లో లెనిన్ యిలా చెప్పారు: "మనకు వందల వేల సంఖ్యలో యువజన కార్మికవర్గం, రైతాంగం వున్నారు..... వీరు మనవద్దకు అధిక సంఖ్యలో వస్తున్నారు."[2] "....మన యిబ్బందులు మరింత తీవ్రతర మయ్యాయి." తిరిగి ఇటువంటి పరిస్థితిఏర్పడింది, 1920 వసంత కాలంలో రిపబ్లిక్‌పై పోలెండ్ సైన్యాలు, క్రిమియాలో మిగిలియున్న డెనికిన్ సైన్యాలు దాడి చేశాయి. ఈ దాడికి బారెన్ రాంగెల్ నాయకత్వం వహించాడు. కొమ్సొమోల్ సంస్థలు తిరిగి సైన్య సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించాయి.

---

1. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 29, పుట 436
2. వి. ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 30, పుట 133

అన్ని జాతులకు — రష్యన్‌లు, ఉక్రేనియన్లు, లాత్వియన్లు, బైలో రష్యన్లు, ఉజ్బెక్‌లు, జార్జియన్లు, కజాక్‌లు, అజర్‌బైజానియన్లు, ఆర్మీనియన్లు, తజిక్‌లు- చెందిన యువజనులు విప్లవాన్ని పరిరక్షించడానికి ఒకే తాటిపై నిలబడి వీరోచితంగా పోరాడారు. కామ్సొమోల్ సభ్యులు తమ శ్రేణుల్లో 2 లక్షలమంది వుండేవారు.

యువ కామ్సొమోల్ సంస్థ కఠినమైన సాయుధ పోరాట పాఠశాలలో రాటు తేలింది. ఆర్‌వైసిఎల్ సభ్యులు అంతర్యుద్ధ రంగాలన్నింటిలో నిర్భీతితో పోరాడారు; ప్రజలకు నిస్వార్థ సేవను అందించారు. సైనికుడు, కామ్సొమోల్ సభ్యుడు పెవెలిన్ శత్రువు మరతుపాకి గొట్టానికి అడ్డుగా నిలబడ్డాడు. స్కౌట్ దళానికి కమాండర్ అయిన నెవ్‌జొరోవ్ శత్రువుకు చెందిన ఒక టాంక్‌ను ధ్వంసం చేశాడు. ఒకసారి శత్రు ప్రాంతాల్లో సంచరిస్తూ శత్రు రెజిమెంట్ పతకాన్ని చేజిక్కించుకొన్నాడు. ఒక సైనికుడు వీరోచితంగా పోరాడి యుద్ధరంగంలో నేలకొరిగిన అనంతరమే ఆ వ్యక్తి యువకుడు కాదని 18 ఏళ్ళ యువతి అని, కీవ్‌కు చెందిన కామ్సొమోల్ సభ్యురాలనీ తెలిసింది. ఆమె సభ్యత్వం కార్డుతో దొరికిన ఉత్తరం మూలంగా ఆమె ఎందుకలా ప్రవర్తించిందో అర్థమైంది. తాను ఆడది అని తెలిస్తే యుద్ధానికి వెళ్లనివ్వరేమోనని ఆమె భయపడింది. అంతర్యుద్ధ సంవత్సరాల్లో దాదాపుగా 15 వేలమంది విప్లవ పోరాట యోధులు ఆర్డర్ ఆఫ్ రెడ్ బ్యానర్ అందుకున్నారు. వీరిలో 5 వేలమంది సాహసికులైన కామ్సొమోల్ సభ్యులున్నారు. విప్లవ ప్రతీఘాతశక్తులు జరిపిన పోరాటంలో కామ్సొమోల్ సభ్యులు ప్రదర్శించిన అపూర్వ ధైర్య సాహసాలు మూలంగా దేశమంతటా యువజనుల దృష్టిలో కామ్సొమోల్ సంస్థ గౌరవ ప్రతిష్టలు బాగా పెరిగాయి. దీనితో వేలాదిమంది యువయోధులు సోషలిజంకోసం ఆర్‌వైసిఎల్ శ్రేణుల్లో చేరారు. 1928 లో అఖిల యూనియన్ లెనినిస్టు యువ కమ్యూనిస్టు లీగ్‌కు ఆర్డర్ ఆఫ్ ది రెడ్ బ్యానర్ లభించింది. జోక్యందారులకు వ్యతిరేకంగాను, అంతర్యుద్ధానిక వ్యతిరేకంగా పోరాడినందుకు ఆ ఆర్డర్ లభించింది.

యువజన సంఘాల కర్తవ్యాలు

రష్యన్ యువ కమ్యూనిస్టు లీగ్ మూడవ మహాసభ (1920 అక్టోబర్ 2-20 తేదీల మధ్య) ప్రతినిధులకు మాస్కో ఆకురాలు కాలం శీతల పవనాలతో స్వాగతం పలికింది. తరుణ సోవియట్ రిపబ్లిక్‌కు అవి గడ్డు రోజులు. ఆ సమయానికి ప్రతీఘాత విప్లవశక్తులను పూర్తిగా అణచివేయడం జరిగినా, వైట్‌గార్డ్స్, విదేశీ జోక్యందారుల పూర్తి పతనం దాదాపుగా సమీపించినా యుద్ధం మూలంగానూ, ఆర్థిక అస్తవ్యస్థ పరిస్థితి మూలంగా దేశం చిన్నాభిన్నంగా వుంది. మహాసభ ప్రారంభ

మైన రోజున ప్రావ్దా పత్రిక రెండే రెండు పీసులతో వెలువడింది. ఆ రోజుల్లో కాగితానికి కొరత వుండేది. కాగితమే కాదు ప్రతిది—ఆహారం, ఇంధనం, ముడిసరకులు, దుస్తులు అన్నీ కొరతగా వుండేవి. చాలామంది ప్రతినిధులు సరైన వస్త్రధారణ లేకుండానే మాస్కోకు వచ్చారు.

5 లక్షలమంది సభ్యులుగల కొమ్సొమోల్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ మాస్కో చేరుకున్న 602 మంది ప్రతినిధులు సభలో ప్రస్తావించదలచుకున్న సమస్యలు ఆర్థిక పరమైనవి కావు. నూతన సమాజ నిర్మాణంలో పార్టీ దేశంపై బృహత్తర కర్తవ్యాలను మోపింది. కార్మికులంతా ఆ కర్తవ్యాలను అర్థం చేసుకునేలా చేయడం, వాటి అమలుకు ప్రజలను సమీకరించడం అవసరమైంది. ఇందులో కొమ్సొమోల్ నిర్వహించవలసిన పాత్ర ఎంతో ముఖ్యమైనది .కొమ్సొమోల్ సంస్థలకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించడానికి ఆర్‌వైసిఎల్ తన అత్యున్నత వేదిక అయిన అఖిల రష్యా మహాసభను జరిపింది.

మహాసభ జరగడానికి కొంచం ముందు, ఆర్‌వైసియల్ కేంద్రకమిటీ లెనిన్ సలహాను, సహాయాన్ని కోరుతూ మహాసభలో రాజకీయ నివేదిక సమర్పించవలసిందిగా కోరింది. అందుకు లెనిన్ అంగీకరించారు.

లెనిన్ దేనిగురించి మాట్లాడారు. యుద్ధరంగం నుంచి మాస్కోకు వచ్చిన వారంతా పార్టీ నాయకుడు, సోవియట్ ప్రభుత్వాధినేత అయిన లెనిన్ ప్రతీఘాత విప్లవాన్ని సాధ్యమైనంత త్వరగా అణచివేయమని, ఆర్థిక రంగంలో సాధించవలసివున్న వేలాది తక్షణ సమస్యలను పరిష్కరించడానికి సమాయత్తం కావలసిందిగా ఆదేశిస్తారని ఆశించారు. అయితే ఉపన్యాస ప్రారంభం, ప్రతినిధులంతా పేర్కొన్నట్టుగా కొంచం ఆశ్చర్యం కలిగించింది. ప్రాథమిక, అత్యంత ముఖ్యమైన కర్తవ్యాన్ని లెనిన్ రెండే రెండు మాటల్లో చెప్పారు: బాగా చదువుకోండి. "కమ్యూనిస్టు యువత పేరును నిజంగా నిలబెట్టదలచుకొంటే యువజనులు విజ్ఞానాన్ని ఎలా సముపార్జించుకోవాలో, మేము ప్రారంభించినదాన్ని పూర్తి చేయడానికి యువజనులకు ఎలా శిక్షణ యివ్వాలో" అన్న మాట గురించీ ఆయన ప్రసంగించారు."[1]

కమ్యూనిజాన్ని అధ్యయనం చేయడం—ఏమి చదవాలి అన్నదానికి యిది మౌలిక సమాధానం. ఆచరణలో దీని అర్థం ఏమిటి?

కమ్యూనిజం గురించి లోగడ రాసిన దానిలో ప్రావీణ్యం సంపాదించడం ఒక్కటే కాదు అని దీని అర్థం. ఒకవేళ దీని అర్థం అదే అయివుంటే కేవలం అనిర్దిష్టమయిన పరిజ్ఞానంలో,సిద్ధాంతంలో ప్రావీణ్యం సంపాదించడంగా మాత్రమే

---

1. వి.ఐ. లెనిన్, ఏరిన రచనలు, సంపుటి 31, పుట 284

వుండేది. అయితే పరిజ్ఞానం లేకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవడం అసాధ్యం. అటువంటి దృక్పథం కేవలం సాహిత్యం ద్వారా కూడా ఏర్పడదు. కమ్యూనిజాన్ని అధ్యయనం చేయడమంటే కమ్యూనిస్టు నినాదాలను బట్టీపట్టడం, లోగడ శాస్త్రీయ దృక్పథంతో సాధించిన విజయాలన్నింటిని తోసిపుచ్చడం అని కాదు అర్థం. విద్యార్థుల నెత్తిన అనవసరమయిన పరిజ్ఞానాన్ని భారీ మోతాదులో రుద్దే, వాస్తవ విషయాల గురించి ఏమాత్రం ఆలోచించకుండా కేవలం వాటిని బట్టీపట్టించే పాత విద్యావ్యవస్థను లెనిన్ విమర్శించారు.ఒక నూతన "శ్రామికవర్గ" సంస్కృతిని నిర్మించడానికిగాను పాత సమాజంలోని సాంస్కృతిక,శాస్త్రీయ వారసత్వాన్ని పూర్తిగా నిర్మూలించాలనే "విప్లవకారుల్ని" కూడా లెనిన్ అంత నిశితంగానూ దుయ్యబట్టారు. "మానవాళి సృష్టించిన అన్ని సంపదల పరిజ్ఞానంతో మీ మనస్సు సుసంపన్నం అయినప్పుడే మీరు సరైన కమ్యూనిస్టు కాగలరు"[1] అని లెనిన్ ప్రతినిధులకు వివరించారు.

కమ్యూనిజం అధ్యయనానికి సంబంధించిన లెనిన్ భావనలో సమాజాన్ని నియంత్రించే నియమాల గురించి తెలుసుకోవడం, శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధించిన తాజా విజయాలను గురించి తెలుసుకోవడం వుంటాయి.

చైతన్యపూరితమైన కమ్యూనిస్టు మాదిరిగానే యువకుడు "....యువ కమ్యూనిస్టు లీగ్‌లో చేరడంద్వారా కమ్యూనిజాన్ని నిర్మించేలా పార్టీకి సాయపడతానని, ఒక కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మించేలా యావత్తు యువతరానికి సాయపడతానని ప్రతిన బూనాలి. ఆధునిక విద్య ప్రాతిపదికపైనే దాన్ని సృష్టించగలనని అతను గుర్తించాలి. ఈ విజ్ఞానాన్ని సముపార్జించడం యిష్టం లేకపోతే కమ్యూనిజం కేవలం ఒక పవిత్ర భావనగా వుండిపోతుంది."[2]

మహాసభలో ప్రతి ప్రతినిధికి సుపరిచితమైన, సోవియట్ రిపబ్లిక్ జీవనానికి సంబంధించిన నిర్దిష్టమైన సమాచారాన్ని పేర్కొంటూ కమ్యూనిజాన్ని ఎలా అధ్యయనం చేయాలో లెనిన్ వివరించారు.

కమ్యూనిజాన్ని నిర్మించడమంటే శాస్త్రీయ,సోషలిస్టు ప్రాతిపదికపై పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయరంగాన్ని సృష్టించడం, కొత్త శ్రామిక క్రమశిక్షణను ప్రవేశపెట్టడం,ప్రతికార్మికుణ్ణి సాంస్కృతిక రంగంలోకి తీసుకురావడం అని అర్థం. ఇవన్నీ ఒక వెయ్యి "చిన్న" కర్తవ్యాలతో ప్రారంభమయ్యాయి పొరుగున ఉన్న నిరక్షరాస్యులకు

---

1 వి.ఐ. లెనిన్ ఏరిన రచనలు, సంపుటి 31 పుట 287

2. అదే సంపుటిలో పుట 289-290

చదవనూ, రాయనూ నేర్పడం; కరువు నివారణలో సాయపడటం; పరిసరాల లేదా గ్రామపారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం లేదా ఆహారాన్ని పంపిణీ చేయడం.

"యువ కమ్యూనిస్టు లీగ్ యువ కమ్యూనిస్టు తరానికి చెందిన లీగ్‌గా తన పేరు నిలబెట్టుకుంటుంది. తన బోధనలు, శిక్షణ, విద్యలోని ప్రతి అంశం. దోపిడీదారులకు వ్యతిరేకంగా సమస్త శ్రామిక ప్రజలు జరిపే ఉమ్మడి పోరాటంలో పాల్గొనడంతో ముడిపడివుంది"[1] అని లెనిన్ పేర్కొన్నారు.

వర్గపోరాటం, భూస్వాముల, పెట్టుబడిదారుల పాలన నిర్మూలనతో అంతం కాదు. చిన్న యజమానులను, కార్యాలయ ఉద్యోగులను, శాస్త్రవేత్తలను, మేధావులలోని కొంతమందిని తిరిగి ప్రబోధించడం అవసరం; వీరి శతాబ్దాల తరబడి తమ సంక్షేమంపట్ల మాత్రమే ఎలా శ్రద్ధ వహించాలో నేర్పడం జరిగింది.

నైతిక విలువల వర్గ స్వభావాన్ని గురించి లెనిన్ వివరించారు. లెనిన్ యిలా అన్నారు: "కమ్యూనిజాన్ని పటిష్టం చేయడానికి,కమ్యూనిజం నిర్మాణాన్ని పూర్తిచేయడానికి జరిగే పోరాటం పైనే కమ్యూనిస్టు నీతి ఆధారపడి వుంటుంది. కమ్యూనిస్టు శిక్షణకు, ప్రబోధానికి, బోధనకు కూడా అదే ప్రాతిపదిక. కమ్యూనిజాన్ని ఎలా నేర్చుకోవాలి అన్నదానికి యిదీ సమాధానం".[2]

లెనిన్ తన ప్రసంగాన్ని యిలా ముగించారు: "యువ కమ్యూనిస్టు లీగ్ తన పరిజ్ఞానాన్ని బోధనను, శిక్షణను కార్మికుల, కర్షకుల శ్రమతో సమ్మిళితం చేయాలి; అప్పుడే పాఠశాలకు లేదా కమ్యూనిస్టు గ్రంథాల, కరపత్రాల పఠనానికి మాత్రమే పరిమితం కాకుండా వుంటుంది. కార్మికులతో, కర్షకులతో కలసి మెలసి పనిచేయడం ద్వారా మాత్రమే ఎవరైనా నిజమైన కమ్యూనిస్టు కాగలరు. యువజన లీగ్ సభ్యులంతా నిరక్షరాస్యులను అదే సమయంలో తమ ఉద్యోగాలపట్ల ఎంతో ఆసక్తి కలిగి వున్నారని గ్రహించాలి"[3]

మూడవ కామ్సొమోల్ మహాసభలో లెనిన్ చేసిన ప్రసంగం కొద్దిరోజుల అనంతరం ప్రావ్దా పత్రికలో ప్రచురణ అయింది. "యూత్ లీగ్‌ల కర్తవ్యాలు" పేరుతో అది ప్రచురణ అయింది. ఆయన ప్రసంగం సారాంశాన్ని యీ శీర్షిక చక్కగా తెలియజేస్తుంది. యూత్ లీగ్‌లు ఎటువంటి సంస్థల కోవకి చెందినవి; ఈ ప్రశ్న కేవలం సోవియట్ రష్యాలోని యువజన సంఘాలకు మాత్రమే వర్తించదు. లెనిన్ ఉద్ఘాటించినట్టుగా సోషలిస్టు రిపబ్లిక్‌లోని సంస్థలన్నింటికీ యిది వర్తిస్తుంది.

---

1 వి.ఐ లెనిన్ ఏరిన రచనలు, సంపుటి 31, పుట. 295

2. అదే సంపుటి, అదే పుటలో

3. వి.ఐ. లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సంపుటి 31, పుట 298

కొమ్సొమోల్ 3 వ మహాసభలో లెనిన్ చేసిన ప్రసంగం కేవలం రష్యన్ కొమ్సొమోల్‌కి మాత్రమే వర్తించదు; లెనిన్ చేసిన ప్రసంగానికి అంతర్జాతీయ ప్రాధాన్యం వుంది. సోషలిజం పథాన్ని చేపట్టిన జాతుల యువజనులకు అనివార్యంగా ఎదురయే సాధారణ సమస్యలను ఆ ప్రసంగం నిర్వచించింది. ఒకవేళ యీ జాతుల్ని కొన్ని జాతీయ ప్రత్యేకతలు విభజించినప్పటికీ ఒక ప్రాంతానికి, వేరొక ప్రాంతానికీ మధ్య పరిస్థితులు భిన్నంగా వున్నప్పటికీ యువజనులను లెనినిస్టు కమ్యూనిస్టు సూత్రాల సరళిలో పెంచి పెద్ద చేయడం, వారి సంస్థల కార్యకలాపాలు అత్యంత ప్రాధాన్యంగల విషయాలు ఈనాడు లెనిన్ ప్రసంగాన్ని ప్రపంచమంతటాగల కార్యకర్తలు పఠిస్తున్నారు, అధ్యయనం చేస్తున్నారు; విప్లవ శాస్త్రాన్ని అధ్యయనం చేయడంలో ఆయన ప్రసంగం వారికి ఎంతో తోడ్పడుతోంది.

"యువ కమ్యూనిస్టు లీగు ఒక సమరశీల శక్తిగా వుండాలి ; ప్రతి పనిలో సాయపడాలి ; చొరవ, తెగువ ప్రదర్శించాలి" (3వ కొమ్సొమోల్ మహాసభలో లెనిన్ ప్రసంగం నుంచి)

РАЙКОМ
ЗАКРЫТ
ВСЕ УШЛИ
НА ФРОНТ

"విప్లవ విజయాలను పరిరక్షించండి" సోవియట్ రష్యా యువజనులు ఎటువంటి మినహాయింపులు లేకుండా, దీక్షాభావంతో యీ విజ్ఞప్తిని స్వీకరించారు. యువతీ యువకులు యుద్ధరంగానికి వెళ్ళారు. వేలాదిమంది కామ్సొమోల్ సభ్యులు తమ శక్తిని ధారబోశారు; కొంతమంది తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. 1928లో కామ్సొమోల్‌కి అంతర్యుద్ధం సమయంలో కామ్సొమోల్ సభ్యులు ప్రదర్శించిన వీరత్వానికిగాను ఆర్డర్ ఆఫ్ రెడ్ బ్యానర్‌ను ప్రదానం చేశారు.

ప్రపంచపు తొట్టతొలి కార్మికుల, కర్షకుల రాజ్యానికి ఎదురవుతున్న కర్తవ్యాలు బృహత్తరమైనవి. శిథిలాలనుంచి దేశాన్ని పునర్నిర్మించాలి. ఫ్యాక్టరీలను పునర్నిర్మించాలి. వీటితోబాటు సోంచీ పారిశ్రామిక రంగాన్ని పెంపొందించుకోవడం, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం. శాస్త్ర, సాంస్కృతిక విజయాలను అందరికీ అందుబాటులోకి తేవడం. 1931లో సోవియట్ కామ్సొమోల్‌కి ఆర్డర్ ఆఫ్ ది రెడ్ బ్యానర్ ఆఫ్ లేబర్ పురస్కారం లభించింది.



1941 జూన్ **22** న సోవియట్ యూనియన్‌పై నాజీజర్మనీ దాడి చేయడంతో సోవియట్ ప్రజల ప్రశాంత జీవనానికి అంతరాయం ఏర్పడింది. దేశభక్త మహాయుద్ధం 1418 రోజుల



పాటు సాగింది. ఫాసిజంపై విజయం సాధించడానికి సోవియట్ ప్రజలు కనీవినీ ఎరుగని స్థాయిలో మూల్యం చెల్లించ వలసి వచ్చింది. ఆ యుద్ధంలో 20 మిలియన్‌ల మంది సోవియట్ ప్రజలు చనిపోయారు. కొమ్సొమోల్ సభ్యులు, యువజనులు అన్ని యుద్ధరంగాల్లోనూ పోరాడారు. కొమ్సొమోల్‌కి చెందిన యువతీ యువకులు 24 గంటల షిఫ్టులో పని చేసేవారు. సైన్యానికి ఆయుధాలు, మందుగుండు, రొట్టెలను సరఫరా చేసే వారు. దేశభక్త మహాయుద్ధ సమయంలో వైసియల్ కూర్చిన దోహదాన్ని దేశప్రజలు ఎంతో విలువైనదిగా అంచనా వేశారు. 1945 లో వైసియల్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ లభించింది.



యుద్ధం ముగిసింది: దేశం యుద్ధ గాయాల నుండి నెమ్మదిగా కోలుకొన సాగింది. దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి 4 ఏళ్ళు పట్టింది. ఈ పునర్నిర్మాణంలో ఎక్కడ అవసరమైతే అక్కడ కొమ్సొమోల్ సభ్యులు సేవ చేశారు. 1948లో కొమ్సొమోల్‌కి తిరిగి రెండవసారి ఆర్డర్ ఆఫ్ లెనిన్ లభించింది.





బీడు భూముల బాగుసేత — వైసియల్ చరిత్రలో ఇది ఒక శకానికి శకం. వేలాదిమంది కామ్సొమోల్ సభ్యులు బీడు భూముల ప్రదేశాలకు వెళ్ళి ఆ భూముల్ని సాగులోకి తెచ్చారు. గుడారాల్లో నివసిస్తూ రైతుల శ్రమ జీవితాన్ని అలవర్చుకున్నారు వీరు గృహాలను, పాఠశాలలను, ఆసుపత్రులను నిర్మించారు. నూతన సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నిర్మించారు. 1956లో కామ్సొమోల్‌కి మూడవసారి ఆర్డర్ ఆఫ్ లెనిన్ లభించింది.







1968లో వై సియల్ 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. లక్షలాదిమంది యువతీ యువకులు ఆసంవత్సరాల్లో కొమ్సొమోల్ పాఠశాల నుంచి పట్టభద్రులయ్యారు. వీరు పట్టణాలను నిర్మించారు. రోడ్లను, చమురు పంపు గొట్టాలను వేశారు.సోషలిజం నిర్మాణంలో కొమ్సొమోల్ కూర్చిన దోహదానికి, అక్టోబర్ విప్లవ ఆదర్శాలకు అనుగుణంగా యువజనులను తీర్చిదిద్దడానికి చేసిన కృషికి వై సియల్‌కు ఆర్డర్ ఆఫ్ అక్టోబర్ రివల్యూషన్ పురస్కారం లభించింది.





వైసియల్ 20వ మహాసభ 1987 ఏప్రిల్‌లో మాస్కోలో జరిగింది. 40 మిలియన్‌ల వైసియల్ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ 4,833 ప్రతినిధులు హాజరయ్యారు.



"మేము మా జీవితాన్ని మరింత ఉజ్వలంగా, మరింత స్వచ్ఛమైనదిగా, మరింత ఆనందదాయకమైనదిగా తీర్చిదిద్దడానికిగాను దానిని పునర్నిర్మిస్తున్నాం" (కొమ్సొమోల్ 20వ మహాసభలో వై సియల్ కేంద్ర కమిటీ నివేదిక నుంచి)

"కాలం, పురోగమనం"

అది 1919 వ సంవత్సరం. అంతర్యుద్ధం ఉధృతంగా చెలరేగుతోంది. వైట్ గార్డులు పెట్రోగ్రాడ్‌ను సమీపిస్తున్నారు. సాయుధ కార్మికులు, సైనికులు, నావికులు నగర రక్షణకు ఉద్యమించారు. అటువంటి ఒక ఉద్రిక్తపూరితమైన రోజున కొద్దిమందితో కూడిన ఒక బృందం పలుగులు, పారలు పుచ్చుకుని పెట్రోగ్రాడ్ కేసి బయలుదేరింది. వారు యువ ఎర్రసైన్యంలోని సభ్యులు, నావికులు. కార్మికులూను. వీరంతా గాయపడిన వారే. యుద్ధరంగానికి బయలుదేరిన సైనికులు నవ్వుతూ వాళ్ళని యిలా అడిగేవారు: "మీరంతా ఎక్కడికి బయలుదేరారు?"

రష్యా తొలి పారిశ్రామిక రంగ నిర్మాతలు, వ్యవస్థాపకుల తొలి దళాన్ని కలుసుకుంటున్నామని పెట్రోగ్రాడ్ పరిరక్షకులు వూహించలేక పోయారు. వోల్ఖోవ్ నది మీద ఒక జల విద్యుత్ కర్మాగారాన్ని నిర్మించాలని ప్రజాకమిస్సార్ సమితి నిర్ణయించింది. ఆ రోజుల్లో అది యూరప్‌లోకెల్లా పెద్దది. నాలుగు సంవత్సరాల తర్వాత 1923 చివరిలో ఒక బెర్లిన్ వార్తాపత్రిక యిలా వ్యాఖ్యానించింది. "రష్యాలో మూడు వింతలున్నాయి. ఎర్రసైన్యం,[1] వ్యవసాయ ప్రదర్శన, వోల్ఖోవ్ ప్రాజెక్టు". మూడు సంవత్సరాల అనంతరం, 1926 డిసెంబర్ 19 న, వోల్ఖోవ్ విద్యుత్ కర్మాగారాన్ని పనిలో పెట్టడం జరిగింది.

వోల్ఖోవ్ విద్యుత్ కర్మాగార సగటు వుత్పాదక శక్తిని పోలిన నూతన సదుపాయాలను సోవియట్ యూనియన్‌లో ప్రతి రెండవరోజు పనిలో పెడుతున్న యీనాడు, ఆ కర్మాగారాన్ని నిర్మించడానికి ఏడు సంవత్సరాలు పట్టిందంటే నమ్మడం కష్టం. అయితే ఆ ప్రాజెక్టుతోనే రష్యా ప్రభుత్వ విద్యుదీకరణ ప్రణాళిక అమలు ప్రారంభమైంది. ఆ పథకం దేశ ఆర్థిక వ్యవస్థను మార్చివేసింది; ఆ మార్పులో కొమ్సొమోల్ చాలా ప్రధానమైన పాత్ర వహించింది.

---

1. అఖిల యూనియన్ వ్యవసాయ ప్రదర్శన: అన్ని సోవియట్ రిపబ్లిక్కుల విజయాలను ప్రదర్శించింది; ఇది పురోగామి అనుభవ పాఠశాల పాత్ర వహించింది.

2

బైట సహాయం లేకుండా రష్యా తన కాళ్ళమీద తాను నిలబడలేదని రుజువు చేయడానికి ప్రయత్నించిన సందేహాస్పదుల అభిప్రాయాలకు భిన్నంగా సోషలిజం నిర్మాణం విజయవంతంగా ముందుకు సాగింది. సోవియట్ రష్యా పారిశ్రామికీకరణ పంథా చేపట్టింది.[1] శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ప్రణాళికా రచనా సంస్థలు దేశ ఆర్థిక వనరులను కూలంకషంగా పరిశీలించారు; దేశ ఆర్థిక స్తోమతలను నిర్ధారించారు. మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించింది యీ విధంగానే. దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చివేయగలిగే ఒక శక్తివంతమైన భారీ పారిశ్రామిక రంగాన్ని సృష్టించడం దాని మౌలిక కర్తవ్యం.

తొలి పంచవర్ష ప్రణాళిక ఒక ప్రధానమైన నిర్మాణ కార్యక్రమాన్ని తలపెట్టింది. 1500 లకుపైగా భారీ పారిశ్రామిక ప్రాజెక్టులను నిర్మించవలసి వుంది. నూతన తరహా కర్మాగారాలను సృష్టించవలసి వుంది; ఆధునిక, శాస్త్ర, సాంకేతిక ప్రమాణాలకు దీటైన భారీ పారిశ్రామిక సముదాయాలను సృష్టించవలసి వుంది. పార్టీ విజ్ఞప్తికి స్పందిస్తూ లెనినిస్ట్ కామ్సొమోల్ యీ కార్యక్రమం అమలులో క్రియాశీల పాత్ర వహించింది.

సోవియట్ పారిశ్రామిక రంగ తొలి ఫలం స్టాలిన్‌గ్రాడ్ ట్రాక్టర్ కర్మాగారం (నేటి వోల్గాగ్రాడ్ అప్పటి స్టాలిన్‌గ్రాడ్) సంక్షిప్త చరిత్ర, నూతన శక్తివంతమైన కర్మాగారాల నిర్మాణంలో కామ్సొమోల్ ఎటువంటి పాత్ర వహించిందో స్పష్టంచేసింది. 1926 వేసవిలో యీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైంది. నగర నడిబొడ్డుకు 18 కిలో మీటర్ల దూరంలో వోల్గానది సమీపంలోని స్టెప్పీ భూభాగంపై నిర్మాణం సాగింది. పని చాలా నెమ్మదిగా సాగింది. కార్మిక బలగంలో మూడింట రెండు వంతుల మంది సీజనల్ కార్మికులు. కర్మాగారాన్ని పనిలో పెట్టడానికి నిర్ణయించిన గడువు ఒక సంవత్సరం మాత్రమే వుందనగా నిర్మాణం యింకా పూర్తి అయిన దశలో లేదు. ఆ క్లిష్ట సమయంలో ప్రాజెక్టు మేనేజర్ వైసియల్ కేంద్ర కమిటీకి ఒక లేఖ రాస్తూ కార్యకర్తలను పంపవలసిందిగా అభ్యర్థించారు. ఆ లేఖలోని విషయాలను చర్చించిన మీదట యువజనులకు కామ్సొమోల్ కేంద్ర కమిటీ ఒక విజ్ఞప్తి చేసింది. కేవలం కొద్ది రోజులకే మాస్కో, లెనిన్‌గ్రాడ్, ఉక్రెయిన్, బైలో రష్యా యింకా దేశంలోని యితర రిపబ్లిక్కులు, ప్రాంతాలనుంచి కామ్సొమోల్ సభ్యులు లెనిన్‌గ్రాడ్‌కు రాసాగారు.

---

1. పారిశ్రామికీకరణ :- జాతీయ ఆర్థిక వ్యవస్థలో యంత్ర నిర్మాణ పరిశ్రమను సృష్టించే పథకం. 1929లో ప్రారంభించి సోవియట్ దేశ పారిశ్రామికీకరణ 1940 లో పూర్తి అయింది.

1923 మేలో కర్మాగార నిర్మాణసంస్థ విభాగంలో కామ్సొమోల్ సభ్యులు పదిమంది వుండేవారు. 1929 వేసవి నాటికి వీరి సంఖ్య 230 కి పెరిగింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయేనాటికి నాలుగున్నర వేలమంది కామ్సొమోల్ సభ్యులు ఆ నిర్మాణంలో పాల్గొన్నారు. ఎముకలు కొరికే చలి వున్నప్పటికీ కార్మికులు రేయిం బవళ్ళు పని చేస్తూ, గడువుకన్నా ముందుగా ఆ ముఖ్య ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేశారు. 1930 జూన్ 17 నాటికి కూర్పు శ్రేణినుంచి తొలి ట్రాక్టరు బయటకు వచ్చింది.

స్టాలిన్‌గ్రాడ్ వెళ్ళిన 7 వేలమంది కామ్సొమోల్ కార్యకర్తలు నూతనప్రాజెక్టుల నిర్మాణంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమం యింకా పెరగసాగింది. ఈనాడు ముఖ్యమైన పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణ స్థలాలకు దాదాపుగా లక్షమంది యువ కార్యకర్తలు వస్తుంటారు. వీరిలో 44 వేలమంది యువతీ యువకులు జూన్ 1929 నుంచి జూన్ 1930 లోపున దేశంలోని నూతన ప్రాజెక్టులలో పని చేయడానికి వెళ్ళారు. వీరు మాగ్నితొ గొరస్క్ ఉక్కు కర్మాగారాన్ని (ఉరల్స్)ఖార్కొవ్ ట్రాక్టర్ కర్మాగారాన్ని (ఉక్రెయిన్) నిర్మించారు. తుర్కెస్తాన్- సైబీరియా రైలు మార్గాన్ని వేశారు.

1927 మార్చిలో యూరప్‌లోకెల్లా రెండవ అతిపెద్ద విద్యుత్ కర్మాగార నిర్మాణం ప్రారంభమైంది. అది 650,000 కిలోవాట్‌ల ఉత్పాదక శక్తిగల ద్నెప్రొవ్‌స్క్ ప్రాజెక్టు. ద్నెప్రొవ్‌స్క్ విద్యుత్ కర్మాగారం విద్యుదుత్పాదక శక్తిలో వోల్ఖొవ్ ప్రాజెక్టును అధిగమించింది. శిలల తవ్వకం, కాంక్రీట్ పనుల పరిమాణం వోల్ఖొవ్ విద్యుత్ కర్మాగారంతో పోల్చితే నాలుగురెట్లు ఎక్కువ.

పరికరాలను కూర్చడం ప్రారంభమైనప్పుడు పని పూర్తిచేయడానికి తమకున్న ఉత్సాహం ఒక్కటే సరిపోదని కామ్సొమోల్ సభ్యులు గ్రహించారు; సాంకేతిక విషయాలు తెలిసివుండాలి; సాంకేతిక పరిజ్ఞానం కలిగి వుండాలి. కామ్సొమోల్ విభాగాల్లోని అత్యంత విద్యార్హతలుగల వారిని ఎలక్ట్రిషియన్‌లుగా, ఫిట్టర్లుగా శిక్షణ పొందేందుకు పంపించారు. ఇంజనీర్ల మార్గదర్శకత్వంలో టర్బైన్లను, నియంత్రణ ఫలకాలను, యితర పరికరాలను ఎలా కూర్చాలో నేర్చుకోసాగారు. ఒకసారి ఒక ఇటాలియన్ ప్రొఫెసర్ నిర్మాణ స్థలానికి వచ్చి మేనేజర్‌ను యిలా అడిగాడు: "సాంకేతిక పరికరాల శిక్షణను పొందుతున్నది ఎంతమంది?" "పదివేలమంది" అని మేనేజర్ జవాబు యిచ్చాడు. "అయితే పని చేస్తున్నది ఎంతమంది?" అని ఆ ప్రొఫెసర్ ఆశ్చర్యంగా అడిగాడు. "చదువుకుంటున్నవాళ్ళే" అని ఆ మేనేజర్ తాపీగా సమాధానం చెప్పాడు.

కొద్దిగా మాత్రమే చదువుకున్న యువజనులు దీన్ప్రొపెట్రోవ్స్క్ నిర్మాణప్రదేశానికి వచ్చినప్పుడు వృత్తి శిక్షణ, పౌర-రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందేవారు. దీన్ప్రొపెట్రోవ్స్క్ ప్రాజెక్టు అత్యున్నత నిపుణ సిబ్బంది కేంద్రంగా రూపొందింది. వీరిలో చాలమంది ఆ తదనంతరం ఉత్పత్తి మేనేజర్లుగా పదవి స్వీకరించారు.

దీన్ప్రొపెట్రోవ్స్క్ విద్యుత్ కర్మాగార నిర్మాణం కొమ్సొమోల్‌లో ఒక నూతన చొరవ పెంపొందడానికి దారితీసింది. ఇది కర్మాగారాలను మాత్రమేకాక, ఆర్థిక వ్యవస్థలోని యావత్తు శాఖల నిర్మాణాన్ని కూడా చేపట్టసాగింది. 1930 డిసెంబర్‌లో వైసియల్ దేశ విద్యుదీకరణ బాధ్యతను స్వీకరించడానికి తన సంసిద్ధతను ప్రకటించింది. వైసియల్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో యువ ఇంజనీర్ వి. సైకొవ్ అధిపతిగా ఒక ప్రత్యేక కేంద్ర కార్యాలయాన్ని నెలకొల్పారు. 1931 లో కొమ్సొమోల్ 18 విద్యుత్ కర్మాగారాల నిర్మాణ బాధ్యతల్ని స్వీకరించింది. వేలాదిమంది యువజనులు భవన నిర్మాతలయ్యారు; గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ నిర్మాణంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

"మీ కృషిని చూసి కొమ్సొమోల్ గర్విస్తోంది. సత్వర నిర్మాణంలో మీరు వీరోచిత ప్రమాణాలను ప్రదర్శించారు. కొమ్సొమోల్ చరిత్రలో ఒక ఉజ్వలమైన పుటను చేర్చారు" అని వైసియల్ కేంద్రకమిటీ, మాగ్నితొగోర్స్క్ ఉక్కుకర్మాగార నిర్మాణంలో సాయపడిన కొమ్సొమోల్ సభ్యులను అభినందిస్తూ పేర్కొంది. తొలి సోవియట్ పంచవర్ష ప్రణాళికా కాలంలో నిర్మాణ ప్రదేశాల్లో అత్యున్నత ఉత్పాదక ప్రమాణాలను, నిస్వార్థశ్రమను ప్రదర్శించిన కొమ్సొమోల్ సభ్యులందరికీ యీ మాటలు వర్తిస్తాయి.

3 వ కొమ్సొమోల్ మహాసభ ప్రతినిధుల నుద్దేశించి లెనిన్ ప్రసంగిస్తూ, నూతన నిర్మాణ ప్రదేశాల్లో యువజనులు తమ దేశ భవిష్యత్తును ఎలా దర్శించారో వివరించారు. వీరు భవిష్యత్తును దర్శించడమే కాదు, దానిపట్ల వీరిలో విశ్వాసం పెంపొందింది కూడా. ఆ భవిష్యత్తును చేరువకు తీసుకురావడానికి తాము నిర్వహించవలసిన పాత్ర ఏమిటో వీరు గ్రహించారు.

తొలి పంచవర్ష ప్రణాళిక అనుకున్నదానికన్న ముందుగానే, నాలుగు సంవత్సరాలు దాటగానే పూర్తిఅయింది. ఆ కాలంలో సోవియట్ యూనియన్‌లో 1500 లకుపైగా నూతన కర్మాగారాలను నిర్మించడం జరిగింది. పరిశ్రమలకు నిధులు రెట్టింపు అయ్యాయి. భారీ పరిశ్రమలకు సంబంధించి నిధులు మూడురెట్లు పెరిగాయి. జాతీయ ఆర్థిక వ్యవస్థ సోషలిస్టు పునర్నిర్మాణానికి శక్తివంతమైన భారీ పారిశ్రామికరంగం, సాంకేతిక ప్రాతిపదికను సృష్టించడమనే ప్రాథమిక కర్తవ్యం పూర్తిఅయింది.

సోషలిస్టు ఉత్పత్తిలో భారీ సంఖ్యలో గ్రామీణ ప్రాంతాలనుంచి యువతీ యువకులు పాల్గొనేలా చేయడానికి లెనినిస్టు - కొమ్సొమోల్ పార్టీకి సాయపడింది; వీరు నిపుణ కార్మికులుగా, ప్రవీణులుగా రూపొందేలా పార్టీ కృషిచేసింది; సోషలిజం నిర్మాణం ఆశయంపట్ల నిస్వార్థ దీక్షభావాన్ని వారిలో పాదుకొల్పింది. 1931 లో వైసియల్‌కు, తొలి పంచవర్ష ప్రణాళికను పూర్తిచేయడంలో దోహదం కూర్చినందుకు ఆర్డర్ ఆఫ్ రెడ్‌బ్యానర్ ఆఫ్ లేబర్ లభించింది.

గ్రామీణ ప్రాంతాల్లో నూతన జీవితం కోసం

సోవియట్ ప్రభుత్వం తొలిడిక్రీ అయిన శాంతి డిక్రీని ప్రకటించిన వెంటనే భూమి డిక్రీని కూడా ప్రకటించింది. లోగడ బడా భూస్వాముల చేతుల్లో వుండిన భూముల్ని ప్రజల సొత్తుగా ప్రకటించి, వాటిని దున్నేవాళ్ళకి బదిలీ చేశారు. విప్లవానికి పూర్వం రష్యాలోని లక్షలాదిమంది రైతులకు భూములు వుండేవికావు. ఒకవేళ వున్నా చాలా చిన్న చిన్న కమతాలు వుండేవి. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యం, ఆకలి నిరంతరం విలయతాండవం చేస్తుండేవి. పంటలు సరిగా పండని సంవత్సరాల్లో, లక్షలాది మంది రైతులు పస్తులతో ప్రాణాలు విడిచేవారు.

కమ్యూనిస్టుపార్టీ భూమి డిక్రీ జారీచేయడంతో దేశంలో నూతన వ్యవసాయ విధానం అమలు ప్రారంభమైంది.

గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికులకు యంత్రాలు, రుణాలు, విత్తనాలు, ఎరువులు సమకూర్చడంద్వారా ప్రభుత్వం సహాయం అందజేసింది. అయితే పొలాలు చిన్నవిగా వుండటంచేత దూరం దూరంగా వుండటంచేత, వ్యవసాయం ప్రైవేటు యాజమాన్యం చేతుల్లో వుండటంచేత గ్రామీణ ప్రాంతాల్లో సోషలిజం నిర్మాణానికి అవరోధం ఏర్పడింది. పేదరైతులు దివాళాతీశారు; సంపన్న రైతుల—కులక్కుల పనివాళ్ళుగా మారిపోయారు. గ్రామీణ ప్రాంతంలో వర్గ విభజన, రైతుల దోపిడీ కొనసాగుతూనే వుంది.

మనం మన చిన్న చిన్న కమతాలను లోగడ మాదిరిగానే సాగుచేసుకోవడం కొనసాగిస్తే స్వేచ్ఛా పౌరులుగా, స్వేచ్ఛగా సాగుచేసుకున్నప్పటికీ, మనం సర్వనాశనం కాక తప్పదు...." [1]

చిన్న రైతులను భారీసంఖ్యలో స్వచ్ఛందంగా సమైక్యమయే ప్రాతిపదికపై నూతన భారీ, అత్యున్నత యాంత్రికీకృత సోషలిస్టు వ్యవసాయ కర్మాగారాలను సృష్టించడం లెనిన్ సమిష్టికరణ పథకం ఉద్దేశం; ఆటువంటి కర్మాగారాది సంస్థలను ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలని (ప్రభుత్వ వ్యవసాయ కర్మాగారాది సంస్థలు), సమిష్టి వ్యవసాయ క్షేత్రాలని (స్వచ్ఛంద సమిష్టి రైతు సంస్థలు) పేరు పొందాయి.

---

1. వి. ఐ. లెనిన్. కలెక్టెడ్‌వర్క్స్, సంపుటి 24, పుట 503-504.

20 వ దశకం చివరిలో గ్రామీణ ప్రాంతంలో సోషలిస్టు పునర్నిర్మాణంకోసం విస్తృత ఉద్యమాన్ని పార్టీ ప్రారంభించింది. ఆ పోరాటంలో కామ్సొమోల్ సభ్యులు అగ్రశ్రేణుల్లో వున్నారు. సొంతశ్రమతో సమిష్టి వ్యవసాయ ప్రయోజనాల గురించి, లాభాల గురించీ వీరు రైతులకు తెలియజేశారు కమ్యూనిస్టుపార్టీ సభ్యులతోకలిసి వీరు ముందుగా సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో చేరారు; వ్యవసాయ యంత్రాలను ఎలా వుపయోగించాలో నేర్చుకున్నారు. 1929 జులై నుంచి అక్టోబర్ లోపుగా దేశమంతటా బాదాపుగా పది లక్షల వ్యవసాయ కమతాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా రూపొందాయి; విప్లవానంతరం 12 సంవత్సరాలలో చిన్న కమతాలు వ్యవసాయ క్షేత్రాలుగా రూపొందిన సంఖ్యకు యిది సమానం. 1929 చివరినాటికి 2.4 మిలియన్ క్షేత్రాలు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో చేరాయి. సంపన్న రైతులు పేద రైతులను ఆదర్శంగా తీసుకుని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో చేరసాగారు. దేశంలోని పలు ప్రాంతాల్లో సమిష్టి వ్యవసాయక్షేత్ర ఉద్యమం సర్వతోముఖ సమిష్టి వ్యవసాయీ కరణగా రూపొందసాగింది.

కాలంతోబాటు కొత్త సమస్యలు తలఎత్తాయి. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడం ఒక్కటేకాదు అంతకన్న చెయ్యవలసింది యింకా ఎంతోవుంది. క్షేత్రాలలో యంత్రాలను విస్తృతంగా వుపయోగించవలసి వచ్చింది; యంత్ర, ట్రాక్టర్ కేంద్రాల నిర్మాణాన్ని ప్రారంభించవలసి వచ్చింది. కామ్సొమోల్ సభ్యులు సబోత్నిక్ లను [1] నిర్వహించారు; సంగీత కార్యక్రమాలను, యింకా యితర వినోద కార్యక్రమా లను ఏర్పాటుచేశారు; వీటికి వసూలైన మొత్తాలను వ్యవసాయ యంత్రాలను కొనడానికి వినియోగించారు. "విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు ఉక్కు గుర్రాల శ్రేణుల్ని యిస్తారు" అనే నినాదం పేరిట కజాన్‌కు చెందిన 15 వేల మంది విద్యార్థులు నిధుల సేకరణ ఉద్యమంలో చేరారు. అతి స్వల్పకాలంలో ఉక్రెయిన్‌లోని కామ్సొమోల్ సభ్యులు 100 ట్రాక్టర్లకు, సైబీరియాలో 15 ట్రాక్టర్లకు, ఉత్తరాది కాకసస్‌లో 20 ట్రాక్టర్లకు సరిపడే ధనాన్ని సేకరించారు. 1929 మొదటి భాగంలో కామ్సొమోల్ సభ్యులు 300 ట్రాక్టర్లు కొనడానికి సరిపడా ధనాన్ని సేకరించారు. ఆ కాలంలో అది చాలా పెద్ద మొత్తమేనని చెప్పాలి.

"ట్రాక్టర్ల కోసం—కామ్సొమోల్ సభ్యులు" 1929 లో వైసియల్ కేంద్ర కమిటీ ముందుకు తెచ్చిన యీ నినాదం గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రాముఖ్యం పొందిన నినాదాల్లో ఒకటి అయింది. దేశంలోని మొట్టమొదటి 158 యంత్ర, ట్రాక్టరు

1. సబోత్నిక్ : ఇది సబోతా అనే మాటనుంచి వచ్చింది. అంటే శనివారం సెలవు రోజున వేతనం లేకుండా స్వచ్ఛందంగా పనిచేయడం.

స్థావరాల్లోని 21 వేల ట్రాక్టరు ఆపరేటర్లు, బ్రిగేడ్ లీడర్లు, ఫీల్డ్-క్రాప్ వర్కర్లలోని మూడింట రెండువంతుల మంది 23 ఏళ్ళలోపు వయస్సుగల యువజనులు. వీరిలో 5 వేల మంది కామ్సొమోల్ సభ్యులు. పార్టీనిర్మాణం అను పత్రిక ఆ సమయంలో యిలా వ్యాఖ్యానించింది: "సోవియట్ యూనియన్‌లో యంత్ర, ట్రాక్టర్ స్థావరాలు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు మనం కామ్సొమోల్‌కి ఎంతో రుణపడి వున్నాం." 1934 చివరినాటికి 2.5 మిలియన్ ట్రాక్టర్ ఆపరేటర్లలో, కంబైన్ ఆపరేటర్లలో, ట్రక్ డ్రైవర్లలో, మెషీన్ ఆపరేటర్లలో యువజనులు 80 శాతం మంది వున్నారు. యంత్రాలను నడపడం కేవలం పురుషులకు మాత్రమే సంబంధించిన వృత్తి అన్న భావనకు కాలం చెల్లింది. మహిళలతో తొలి ట్రాక్టర్ బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసిన ఉక్రెయిన్ కామ్సొమోల్ సభ్యురాలు పాషా అంగిలీనా విజ్ఞప్తికి సుముఖంగా ప్రతి స్పందిస్తూ కామ్సొమోల్ సభ్యులైన అనేకమంది యువతులు యంత్ర, ట్రాక్టర్ స్థావరాలలో పనిచేయడానికి వెళ్ళారు. మధ్యఆసియాలోని కామ్సొమోల్ సభ్యులు 5 వేల మంది ట్రాక్టర్ ఆపరేటర్లకు శిక్షణ నిచ్చారు; వీరు యాంత్రికీకృత వ్యవసాయ క్షేత్రాల నిర్వహణలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు.

గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతమైన మార్పులు సంభవించాయి. సోషలిస్టు పరివర్తనలను కులక్కులు తీవ్రంగా ప్రతిఘటించారు. వీరి తుపాకి కాల్పుల శబ్దాలు తరచుగా వినపడుతుండేవి. కార్యకర్తలు గృహాలకు, వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించిన భవనాలకు నిప్పుపెట్టేవారు. ఆ క్లిష్ట సంవత్సరాల్లో కులక్కులు కామ్సొమోల్ సభ్యుల్ని తుపాకులతో బెదిరించేవారు అనిపించేది."

"అద్భుతమైన, కాకలుతీరిన ట్రాక్టర్ ఆపరేటర్"గా పేరుపొందిన కామ్సొమోల్ సభ్యుడు పీటర్ ద్యాకొవ్ చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోయాడు. ఒక వేసవినాటిరాత్రి కులక్‌లు అతనిమీద దాడిచేశారు. ద్యాకొవ్‌ను బాగాకొట్టి, కిరసనాయిల్‌లోముంచి, నిప్పు అంటించారు. 'న్యూపాత్' అనే కమ్యూన్‌కు చెందిన కామ్సొమోల్ సభ్యులు మర్నాటి ఉదయంగాని తమ మిత్రుణ్ణి కనిపెట్టలేక పోయారు. పీటర్ యింకా ప్రాణాలతోను వున్నాడు. అతణ్ణి వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ఎంతో త్వరగానే కోలుకున్నాడు. గాయాలు మానిపోయాయి. తిరిగి ట్రాక్టర్ నడపడం మొదలుపెట్టాడు.

ఎంతోమంది కామ్సొమోల్ సభ్యులు ఒక నూతన, సోషలిస్టు గ్రామీణప్రాంత నిర్మాణంకోసం తమ ప్రాణాలను అర్పించారు. 1930 వ దశకం ఆరంభంనాటికి 25 మిలియన్‌ల చిన్న చిన్న, విడి విడి కమతాలతో ఏర్పడిన ప్రభుత్వ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, దేశంలో అతిపెద్ద వ్యవసాయ దిగుబడి కేంద్రాలుగా రూపొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో సమిష్టి వ్యవసాయ క్షేత్ర వ్యవస్థ ఏర్పడింది; అంటే

యీ వ్యవస్థ అర్థం దేశంలో వ్యవసాయోత్పత్తి సోషలిస్టు పునర్నిర్మాణం మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సంబంధాల్లో ఒక ప్రధానమైన విప్లవ పరివర్తన అని కూడా అని వ్యవసాయ రంగంలో కూడా సోషలిస్టు పద్ధతి ఆధిక్యత సంపాదించింది.

సాంస్కృతిక విప్లవ అగ్రభాగాన

జాతీయ సంస్కృతి బాగా అభివృద్ధి చెందివుండకపోతే శక్తివంతమైన పారిశ్రామికరంగాన్ని సృష్టించడం అత్యంత ఫలప్రదమైన వ్యవసాయ ఉత్పత్తిని ఏర్పాటుచేయడం సాధ్యమై వుండేదికాదు. ఆ కారణంచేతనే పారిశ్రామికీకరణ ప్రయత్నాలు, గ్రామీణ ప్రాంతాల సమిష్టికరణ సాంస్కృతిక విప్లవంతో సన్నిహితంగా ముడిపడి వున్నాయి. "—నిరక్షరాస్యత రాజ్యమేలే దేశంలో కమ్యూనిస్టు సమాజాన్ని నిర్మించడం సాధ్యంకాదు" అని కమ్సొమోల్ మూడవ మహాసభలో లెనిన్ చెప్పారు.

ఈనాడు ఆ సంవత్సరాలనాటి కర్తవ్యాలు చాలా స్వల్పంగా వున్నట్టుగా కనిపిస్తాయి; నిరక్షరాస్యతను నిర్మూలించడం, సార్వత్రిక ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం. అయితే అప్పట్లో అది చాలా భారీ లక్ష్యమనే చెప్పాలి. ధ్వంసమైన ఫ్యాక్టరీలు, నేలమట్టమైన గ్రామాలు, దెబ్బతిన్న రైలుమార్గాలు - యివీ సోవియట్ రిపబ్లిక్‌కు వారసత్వంగా లభించాయి : అక్టోబర్ విప్లవానికి పూర్వం రష్యా జనాభాలో మూడువంతులమందికి చదవను, రాయనూ రాదు. 40 మైనారిటీ జాతులకు లిఖిత భాషలులేవు. రష్యా యూరప్ భాగంలో సార్వత్రిక అక్షరాస్యతను సాధించడానికి కనీసం 120 సంవత్సరాలు పడుతుందని, కాకసస్‌లో, సైబీరియాలో 430 సంవత్సరాలు పడుతుందని 1906 లో ఒక రష్యన్ పత్రిక జోస్యం చెప్పింది.

సాంస్కృతిక విప్లవం అమలులో తీసుకున్న తొలిచర్యల్లో అక్షరాస్య ఉద్యమం ఒకటి. విజ్ఞాన సముపార్జన పథం ఎంతో క్లిష్టమైనది. నదెజ్దక్రుప్‌స్కాయ పేర్కొన్నట్టుగా పాఠ్యపుస్తకాలు లేకుండా, కాగితం లేదా పెన్ను లేకుండా విద్యార్థులు చదువుకునే కాలం అది. పెన్సిళ్ళను గొడ్డళ్ళతో చెక్కుకునేవారు. వెన్నెల కాంతిలో చదువుకునేవారు. ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక పెన్సిల్‌వుండేది; ప్రతి 22 మందికి ఒక పెన్ను, ప్రతి 100 మందికి ఒక సిరాబుడ్డి, ప్రతి విద్యార్థికి ఏడాదికి ఒక నోటు పుస్తకం వుండేది. ప్రజాకమిసార్ లునాచార్‌స్కీ ఒకప్రసంగంలో యీ వివరాలు

తెలియజేశారు.[1] ఆ కాలంలో సోవియట్ ప్రభుత్వం విద్యకోసం చాలా చిన్న మొత్తాలను మాత్రమే కేటాయించ గలిగేది.

సాంస్కృతికాభివృద్ధిలో పార్టీకి కామ్సొమోల్ క్రియాశీల సహాయకురాలైంది. అఖిల యూనియన్ సాంస్కృతిక ఉద్యమ నిర్వాహకురాలయింది.[2] కామ్సొమోల్ సభ్యులు యింటింటికీ వెళ్ళారు; వయోజనులలో నిరక్షరాస్యులు ఎంతమంది వున్నారో లెక్కపెట్టారు. పుస్తకాలకు, కాగితాలకు డబ్బు సేకరించారు; తల్లులు తరగతులకు హాజరవడానికి వీలుగా బేబీ సిట్టింగ్ సదుపాయాలను కలుగజేశారు. వేలాదిమంది కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, హైస్కూల్ విద్యార్థులు, కామ్సొమోల్ సభ్యులు 'నిరక్షరాస్యత నిర్మూలన' సంఘంలో చేరారు.

వీరు రాయడం, చదవడం నేర్చుకున్న తర్వాత కామ్సొమోల్ సభ్యులే వారికి ఉపాధ్యాయు లయ్యారు. చదవడం, రాయడం వచ్చిన ప్రతి కామ్సొమోల్ సభ్యుడు ఒక నిరక్షరాస్యుడికి చదువు చెప్పాలి. కామ్సొమోల్ సభ్యత్వపు కోర్డులో మరొక పేజీ చేర్చారు. అందులో వైసియల్ సభ్యుడు ఎంతమందికి చదవను, రాయను నేర్పాడో వుంటుంది.

నిరక్షరాస్యత నిర్మూలన సమస్య నిజానికి వర్గపోరాట సమస్య అయింది. కులక్కులు, వారి తొత్తులు ప్రతి కొత్త విషయంమీద దాడి చేశారు; పరివర్తనలను తీవ్రంగా ప్రతిఘటించారు. పాఠశాలలను తగులబెట్టారు; ఉపాధ్యాయులను బెదిరించారు; వారిమీద దౌర్జన్యాలు జరిపేవారు. ఉదాహరణకు 1929 మొదటి భాగంలో 200 లకు పైగా బోధకులను హత్య చేయడమో, గాయపర్చడమో లేదా తీవ్రంగా చిత్రహింస పాల్జేయడమో జరిగింది.

అయితే యిది కామ్సొమోల్ సభ్యుల్ని నిరోధించలేదు. వీరు పఠనా మందిరాలను, సంచార పాఠశాలలను, గ్రామీణ ప్రాంతాలలో యువరైతులకోసం పాఠశాలలను ఏర్పాటు చేశారు. వీరు ప్రజలకు ఎలా రాయాలో, చదవాలో నేర్పడమే కాదు, సామూహికంగా పుస్తకాలను, వార్తాపత్రికలను చదవడం, చలనచిత్ర ప్రదర్శనలను

---

1. ప్రజాకమిస్సార్ - ప్రజాకమిసారియేట్ అధిపతి. ఒక నిర్దిష్ట కార్యకలాపాల రంగ కేంద్ర సంస్థ లేదా సోవియట్ యూనియన్‌లో జాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్దిష్ట శాఖ. 1946 లో ప్రజా కమిసారియేట్లను మంత్రులుగా నియమించారు.

2. సోవియట్ యూనియన్‌లో సాంస్కృతిక ఉద్యమాన్ని కామ్సొమోల్ చొరవపై ప్రారంభించారు. వయోజన నిరక్షరాస్యతను నిర్మూలించే కర్తవ్యాన్ని యిది చేపట్టింది.

గోడవార్తా పత్రికలను ఏర్పాటు చేశారు. మాక్సింగోర్కి[1] నాయకత్వంలో పుస్తకాల సేకరణకోసం వైసియల్ కేంద్రకమిటీ ఆధ్వర్యాన ఒక ప్రత్యేక కేంద్ర కార్యాలయం వుండేది. తొమ్మిది మిలియన్ పుస్తకాలకుపైగా సేకరించి గ్రామ గ్రంథాలయాలకు పంపారు.

జాతీయ రిపబ్లిక్కుల్లో కొమ్సొమోల్ సాంస్కృతిక, విద్యా కార్యకలాపాలు అత్యంత జటిలమైనవి, శ్రమతో కూడుకున్నవీను. ఈ ప్రాంతాల్లో ఫ్యూడలిజం అవశేషాలు, సనాతన ఆచారాలు ఎంతో ప్రబలంగా ఉన్నాయి. ప్రాచ్యంలో చాలవరకు యువతులు నిరక్షరాస్యులు; వీరిలో చాలా కొద్దిమందిమాత్రమే యువజన లీగ్‌లో సభ్యులు. అందుచేత యువతులను సామాజిక, రాజకీయ వ్యవహారాల్లో పాల్గొనేలా, సాంస్కృతిక కార్యకలాపాల్లో పాల్గొనేలా చేయడానికి కొమ్సొమోల్ సంస్థలు మహిళలకోసం ప్రత్యేకమైన వైసియల్ విభాగాలను ఏర్పాటుచేశారు. మహిళా క్లబ్బుల, పాఠశాలల కార్యకలాపాలను, యువతులకు తరగతులను బలపరిచారు. ఉజ్బెకిస్తాన్, తుర్కమేనియ, తజకిస్తాన్, ట్రాన్స్‌ఏషియా రిపబ్లిక్కులు, ప్రాంతాలకు చెందిన వేలాదిమంది మహిళలు పాత ఛాందసభావాలను ఎదిరించారు; బానిసత్వ అజ్ఞాన శృంఖలాలను ఛేదించారు.

సోవియట్ తొలి పంచవర్ష ప్రణాళిక నాలుగు సంవత్సరాల్లో పూర్తిఅయింది. నిరక్షరాస్యత నిర్మూలన రంగంలో ఎంచుకున్న లక్ష్యాలకన్నా ఎక్కువే సాధించడం జరిగింది. ఉదాహరణకు 1929-1932 సంవత్సరాల మధ్యకాలంలో 45 మిలియన్ల మంది చదవనూ, రాయనూ నేర్చుకున్నారు.

1930 లో దేశం మరో అడుగు ముందుకు వేసింది - నిర్బంధ, సార్వత్రిక, ఎలిమెంటరీ విద్యావ్యవస్థను (నాలుగు సంవత్సరాలు) ప్రవేశపెట్టింది.[2] వైసియల్ కేంద్రకమిటీ దీని అమలును పర్యవేక్షించింది. కొమ్సొమోల్ సభ్యులు వేలాది పాఠశాలలను మరామత్తు చేశారు. వాటికి అవసరమైన పాఠ్యపుస్తకాలను మొదలైనవాటిని సమకూర్చింది. వైసియల్ రెండు అఖిల యూనియన్ స్వచ్ఛందకృషి రోజులను నిర్వహించింది. వాటిద్వారా 10 మిలియన్ రూబుళ్లు వసూలైంది. ఉన్న పాఠశాలలను పటిష్టం చేయడానికి, కొత్తవాటిని నిర్మించడానికి ఆ డబ్బు వినియోగపడింది.

---

1. ఈనాడు దేశంలో సార్వత్రిక నిర్బంధ సెకండరీ విద్య (10–11 ఏళ్ళు) అమలులో వుంది. సెకండరీ విద్యాపాఠశాలల్లో ఉన్నత పాఠశాలలు, వృత్తి-సాంకేతిక పాఠశాలలూ వున్నాయి.

2. *మాక్సింగోర్కి* (1868-1936)- రష్యన్, సోవియట్ రచయిత, పౌర ప్రముఖుడు.

ఉపాధ్యాయుల సంఖ్య బాగా పెరగడంతో కొమ్సోమోల్ చేయవలసింది ఎంతో వుంది. ఉపాధ్యాయ వృత్తిలో కొమ్సోమోల్ సభ్యులు చేరేందుకు వీలుగా వారికి విద్యాబోధ చేయాలని మూడు అఖిల యూనియన్ విజ్ఞప్తులను చేయడం జరిగింది. 50 వేలమంది యువకార్మికులు, కర్షకులు స్వల్పకాలిక తరగతులను పూర్తిచేసి ఎలిమెంటరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులయ్యారు. 1933 సంవత్సర ఆరంభంనాటికి దేశంలో ప్రతి ఐదవ ఉపాధ్యాయుడు కొమ్సోమోల్ సభ్యుడు.

సిబ్బంది సమస్య సోవియట్ యూనియన్‌లో సాంస్కృతిక విప్లవ ప్రాథమిక సమస్యల్లో ఒకటి. దేశంలో ఉపాధ్యాయులకే కాదు, ఇంజనీర్లకు, ఆర్థికవేత్తలకు, వ్యవసాయ నిపుణులకు, వైద్యులకు తీవ్రకొరత వుండేది.

అంతర్యుద్ధం సమయంలో తన సభ్యుల్ని యుద్ధరంగానికి పంపినట్టుగానే అత్యంత ముఖ్యమైన నిర్మాణ ప్రదేశాలకు పంపినట్టుగానే కొమ్సోమోల్ తన ఉత్తమ ప్రతినిధులను విద్యాసంస్థలకు పంపేది.

వీరిలో చాలామంది శాస్త్రవేత్తలయ్యారు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఇగోర్ కుర్చాతొవ్, గణితశాస్త్రవేత్త మస్తిస్లావ్ కెల్దిష్, ఖగోళ శాస్త్రవేత్త సెర్గీసొనొలొవ్, ఆర్థిక శాస్త్రవేత్త లియొనిద్ కాంతరొవిచ్ మొదలైనవారు వీరిలో వున్నారు.

దేశభక్త మహా యుద్ధ రంగాల్లో

1941 జూన్ 22 వ తేదీ తెల్లవారుఝామున నాజీ జర్మనీ సోవియట్ యూనియన్‌పై దాడిచేసింది. సామ్రాజ్యవాదానికి సాయుధ దురాక్రమణలు జరిపే అవకాశాలు ఎప్పుడూ వుంటూనే వుంటాయి. శాంతియుత సోషలిస్టు పరివర్తనలతో బాటు సోవియట్ యూనియన్ రక్షణ స్తోమతను, దేశభక్త సరళిలో కార్మికుల సైనిక శిక్షణ అత్యంత ఆవశ్యకమైన రాజకీయ కర్తవ్యంగా వుండడం యిందుకు కారణం. ఆ కృషిలో కామ్సొమోల్ క్రియాశీల పాత్ర వహించింది. సైనిక సాంకేతిక క్రీడల్లో సామూహిక పోటీలను నిర్వహించడం, రెడ్ ఆర్మీలో పనిచేయడానికి యువకులకు శిక్షణ యివ్వడం, రాజకీయ అప్రమత్తత సరళిలో, మాతృభూమిపట్ల నిస్వార్థ ప్రేమ సరళిలో యువతరాన్ని తీర్చి దిద్దడం—యివి కామ్సొమోల్ కార్యకలాపాల్లో భాగాలు. వైసియల్ తన సభ్యులను నౌకాదళానికి, విమానదళాలకు పంపింది.

నాజీ జర్మనీ సోవియట్ యూనియన్‌పై దాడి చేసిందన్నవార్త తెలిసిన మరుక్షణం వేలాదిమంది యువతీ యువకులు సైన్యంలో చేరడానికి సైనిక కార్యాలయాలకు, యుద్ధ రంగానికి పంపవలసిందిగా కోరుతూ కామ్సొమోల్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళారు. ఇందులో ఏవిధమైన అతిశయోక్తి లేదు.

యుద్ధం ప్రారంభమైన మొదటి రోజునే వైసియల్ కేంద్ర కమిటీ బ్యూరో "కామ్సొమోల్‌లో సైనిక కృషిపై చర్యలు" పై ఒక తీర్మానాన్ని చేసింది. ఉదాహరణకు, కామ్సొమోల్ సభ్యులందరికీ నిర్బంధ సైనిక శిక్షణను ప్రవేశపెట్టారు; సైనిక సాంకేతిక, వైద్య శిక్షణలో, అగ్నిప్రమాదాల నివారణలో, శాంతి భద్రతల నిర్వహణలో కొన్ని నిర్దిష్టమైన పని నిబంధనలను ప్రవేశపెట్టారు.

కామ్సొమోల్ సభ్యులను, యువజనులను ఒక క్రియాశీల సైన్యంగా సమీకరించడం, రక్షణ కట్టడాల నిర్మాణంలో శ్రామికరంగంలో వారిని సమీకరించడం కామ్సొమోల్ సంస్థల అత్యంత ముఖ్య కర్తవ్యాలుగా వుండేవి. యుద్ధం మొదటి రెండు సంవత్సరాల్లో 3.5 మిలియన్లమంది కామ్సొమోల్ సభ్యులు సాయుధ సైన్యాల్లో చేరారు;

అనేక మిలియన్లమంది ప్రజా స్వచ్ఛంద సేవా కార్యకర్తలుగా యుద్ధరంగానికి వెళ్ళారు. లేదా రక్షణ వ్యవస్థలను నిర్మించడానికి వెళ్లారు. 80,0,000 మంది యువతులు వైద్య శిక్షణ పొందారు. 1.5 మిలియన్ కామ్సొమోల్ సభ్యులు పరిశ్రమలు, నిర్మాణం, వ్యవసాయం, రవాణా రంగాలలోని ప్రధాన శాఖల్లో పనిచేశారు.

కొన్ని పోరాట దళాలలో వున్నది అంతా వైసియల్ సభ్యులే. ఇవి కామ్సొమోల్ యూనిట్లుగా చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోయాయి. ఒకటవ స్మోల్నిస్కీ ముట్టడి బ్రిగేడ్, 85 వ మాస్కో కామ్సొమోల్ మోర్టార్ రెజిమెంట్ అద్భుతమైన రికార్డులు సాధించాయి. 46 వ మహిళా తమన్స్కీ నైట్ బాంబర్ల రెజిమెంట్ (యిందులో అందరూ మహిళా కార్యకర్తలే వుండేవారు) ఎంతో వీరోచితంగా పోరాడింది.

యువజనులు తమ మాతృదేశం కోసం ఎంతో వీరోచితంగా, ధైర్యసాహసాలతో పోరాడారు.

యుద్ధం మొదటి రోజున తన రెజిమెంట్‌లో యువపైలెట్ నికొలాయ్ గస్టెల్లో యిలా అన్నాడు : "మనకు ఎటువంటి పరిస్థితి ఎదురైనా మనం అధిగమిస్తాం. మనకు సహనం వుంది. ఏ పెనుతుఫాను మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదు, మన పట్టుదలను సడలించలేదు." కొద్ది రోజుల అనంతరం ఆయన ఒక వీరకృత్యం జరిపి అజరామరుడయ్యాడు : నిప్పు అంటుకున్న తన విమానాన్ని శత్రు సైన్యాలు, వారి సామగ్రికేసి దూసుకుపోయేలా నడిపాడు.

1943 ఫిబ్రవరి 22 వ తేదీన వెలికిలుకికి సమీపంలోని చెర్నుషీకీ గ్రామంలో జరిగిన పోరాటంలో కామ్సొమోల్ సభ్యుడు అలెగ్జాండర్ మత్రొసొవ్ శత్రువుల బంకర్ నుంచి పేలుస్తున్న మరతుపాకుల తూటాలకు అడ్డుగా నిలిచి వాటి ధాటిని ఆపు చేయగలిగాడు.

యుద్ధకాలంలో 74 మంది సోవియట్ పైలెట్లు గాస్టెలో మాదిరిగా తమ విమానాలను శత్రు స్థావరాల మీద కూల్చివేశారు. అలెగ్జాండర్ మిత్రొసొవ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన వీరకృత్యాన్ని అనుసరించిన 191 మంది సైనికుల పేర్లు తెలిసాయి. మరో 117 మందిలో 24 గురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, 76 మంది కామ్సొమోల్ సభ్యులు వున్నారు. వీరంతా 30 ఏళ్ళ లోపువారు. వీరిలో, రష్యన్లు, ఉక్రెనియన్లు, బైలో రష్యన్లు, కజాక్‌లు, ఆర్మీనియన్లు, జార్జియన్లు, అజర్‌బైజానియన్లు, తాతార్లు, బుర్యాత్‌లు, అబ్కాజియన్లు వున్నారు. దేశభక్త మహాయుద్ధ యువవీరుల్లో సోవియట్ యూనియన్‌లోని అన్ని జాతుల ప్రతినిధులూ వున్నారు. యువ ఉజ్బెక్ వీరుడు కయుమ్

కళ్మెతొవ్ లెనిన్ గ్రాడ్ కోసం సాగిన పోరాటంలో మరణించాడు. ఒకసారి అతను చెప్పిన మాటల్ని యుద్ధకాలంలో సైనికులు అనేక వేలసార్లు పునశ్చరణ చేశారు: "నేను లెనిన్‌గ్రాడ్‌ను రక్షించడానికి వచ్చాను. మాస్కో, లెనిన్‌గ్రాడ్, సోవియట్ రష్యా లేకపోతే స్వేచ్ఛాయుతమయిన ఉజ్బెకిస్తాన్ కూడా వుండదు." మాస్కోకు చెందిన కొమ్సొమోల్ సభ్యుడు, సరిహద్దు గార్డు అయిన వ్లదీమిర్ స్మిర్నొవ్ మరో 13 గ్గురు కామ్రేడ్స్‌తో కలిసి లిథుయేనియాలోని సియ్యాన్స్ పట్టణాన్ని యుద్ధ ప్రారంభం రోజున రక్షించారు. వీరు యుద్ధరంగాన్ని వదిలి ఎక్కడకూ వెళ్ళలేదు. 50 సంవత్సరాల అనంతరం స్మిర్నొవ్ సమాధి బైటపడింది. అతని వస్తువులతోబాటు ఒక చిన్న చీటీ బాగా రంగుబారిపోయి కనబడింది: "మేమంతా చనిపోతున్నాం. కానీ ఎన్నటికీ లొంగిపోము".

దేశభక్త మహాయుద్ధ చరిత్రలో యువ సోవియట్ సైనికులు చేతుల్లో గ్రెనేడ్లు పుచ్చుకొని శత్రు టాంకులమీద పడి వాటిని ధ్వంసం చేసి ప్రాణత్యాగం చేసిన సందర్భాలు కోకొల్లలు. తమ కామ్రేడ్ల దళాలను శత్రువులు చుట్టుముట్టినప్పుడు, కాల్పులు తమపై సాగించేలా వారి దృష్టిని మళ్ళించిన సందర్భాలు ఎన్నో వున్నాయి. చేతిలో మందుగుండు అంతా ఖాళీ అయినప్పుడు శత్రువుల టాంకుల్ని, మోటారు వాహనాలను, యుద్ధ విమానాలను, నౌకలను కావాలని ఢీకొట్టి వాటిని పలుమార్లు ధ్వంసం చేశారు.

కొమ్సొమోల్ సభ్యుల,సోవియట్ యువజనుల వీరకృత్యాలు అత్యద్భుతమైనవి. సామూహిక స్థాయిలో సాగేవి. కేవలం యుద్ధరంగంలో మాత్రమే కాదు. వెలుపల వున్నవారు సైతం విజయం లభించేలా తమ కార్యకలాపాలన్నిటినీ నిర్దేశించారు: రక్షణ స్థావరాలను నిర్మించారు; మందుగుండును, సైనిక పరికరాలను ఉత్పత్తి చేశారు.

యుద్ధం ప్రారంభమయిన 5 వ రోజున ప్రావ్దా పత్రిక రెండు వేలమంది బడి పిల్లలు ఫ్యాక్టరీలలో పనిచేయడానికి వెళ్ళిన సంగతి తెలియజేసింది. అది ఆరంభం మాత్రమే. 1941 ద్వితీయార్థంలో 360 వేలమంది సీనియర్ పాఠశాల విద్యార్థులు ఫ్యాక్టరీలు, నిర్మాణ ప్రదేశాల్లో పనిచేశారు. కర్మాగారాలు యువకులతో నిండిపోయాయి. ప్రతి పదిమంది కార్మికుల్లో 4 గురు 16-25 ఏళ్ళ లోపువారే. అదే సంవత్సరంలో 1.2 మిలియన్‌లకు పైగా యువకులు 18 ఏళ్ళలోపు యువకులు జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగాలు చేపట్టారు. వీరిలో నాలుగో వంతు మంది వారి వయస్సు 16 ఏళ్ళు.

'నీకోసం, యుద్ధరంగంలోవున్న నీ కామ్రేడ్ కోసం పనిచేయి' అన్న ఉద్యమాన్ని దేశం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రారంభించడం జరి

గింది. ఒకే ఒక షిఫ్ట్‌లో రెండు, మూడు లేదా ఐదు కోటాలు పూర్తిచేయడానికి పోటీలు జరిగేవి. ఆ యుద్ధ సంవత్సరాల్లో యిటువంటి పోటీలు జాతీయ స్థాయిలో జరిగేయి.

యుద్ధకాలంలో అపూర్వమయిన పని రికార్డులు నెలకొల్పడం జరిగింది. 1941 డిసెంబర్‌లో గోర్కీ ఆటోప్లాంట్‌లో లేత్ ఆపరేటర్ వి. షుబిన్ నాలుగు గంటల్లో తన రోజువారీ కోటాను ఆరుసార్లు పూర్తి చేశాడు. ఆ తర్వాత ఉత్పత్తి క్రమాన్ని నిర్దుష్టం చేసిన తర్వాత ఆయన ఒక షిఫ్టులో 25 కోటాలు పూర్తి చేసేవాడు.

కొమ్సొమోల్ సభ్యులు, యువజనులుతయారుచేసిన శతఘ్నులు, మందుపాతరలు, టాంకులతో శత్రువులపై దెబ్బతీసేవారు. గాయపడిన సోవియట్ సైనికులకు రక్తం దానం చేసేవారు. రక్తం దానం చేసే ప్రతి పదిమందిలో 7 గురు యువకులు.

యువజనులు, కొమ్సొమోల్ సంస్థలు ధనం, సరకులు సేకరించడానికి సాగిన జాతీయ స్థాయి ఉద్యమానికి గొప్ప దోహదం కూర్చారు. శని, ఆదివారాల్లో జరిగిన స్వచ్ఛంద పని దినాల్లో వచ్చిన డబ్బును రక్షణ నిధికి విరాళం ఇచ్చేవారు. టాంకు శ్రేణులు, యుద్ధ విమానాల స్క్వాడ్రన్లు, సాయుధ రైళ్లు, టార్పిడ్ బోట్లు మొదలయిన వాటిని ఈవిరాళాలతో నిర్మించేవారు; వీటికి 'కులాన్‌స్కీ' కొమ్సొమోల్ సభ్యుడు 'స్వెర్డ్లొవ్‌స్కీ కొమ్సొమోల్ సభ్యుడు' వంటి పేర్లు వుండేవి. ఈ విధంగా కొమ్సొమోల్ సభ్యుల పేర్లు రాయాలంటే ఎన్నో పేజీలకు పేజీలు పడుతుంది.

1945 జూన్ 14 వ తేదీ సాయంత్రం కొమ్సొమోల్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ ప్రదానం చేసినట్టు రేడియోలో వార్త వెలువడింది. సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్[1] అధ్యక్షవర్గాధ్యక్షుడు మిహయిల్‌కి లెనిన్ అవార్డును ప్రదానం చేస్తూ ఇలా అన్నారు: "....లక్షలాదిమంది కొమ్సొమోల్ సభ్యులు వీరోచిత కృత్యాలద్వారా, యువజనులు యుద్ధరంగంలోను, వెలుపలా న్యాయసమ్మతమయిన ఆశయం కోసం నిస్వార్థంగా పోరాటం జరపడం ద్వారా కొమ్సొమోల్ యీ అత్యున్నత గౌరవాన్ని సంపాదించుకున్నది."

వీరు రాజకీయ పరిణతిని, నిర్మాణం పోరాటంలో అనుభవాన్ని, గొప్ప దేశ భక్తిని, సోవియట్ ప్రజలపట్ల నిస్వార్థ విధేయతను ప్రదర్శించారు; సోవియట్ ప్రజల అత్యున్నత నైతిక ప్రమాణాలను వీరు యావత్ ప్రపంచానికి చాటారు.

---

1. సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గం : సుప్రీం సోవియట్ సమావేశం కానప్పుడు దేశంలో ప్రభుత్వ అత్యున్నత సంస్థ.

పునరుజ్జీవనం

....1945 మే, "కా(మేడ్, రష్యాకు పూర్తిగా, అవిభాజ్యంగా మన ప్రాణాన్ని యద్ధం"[1] అనే ఇతివృత్తం మీద పదవతరగతి విద్యార్థులు పరీక్షలలో వ్యాసాలు వ్రాస్తున్నారు. కొమ్సొమోల్ సభ్యురాలు, మాస్కో పాఠశాల విద్యార్థిని నాద్య అలెక్సీవా ఇలా రాసింది: "మన తరం ఒక ఉదాత్తమయిన, క్లిష్టమయిన కర్తవ్యాన్ని సాధించవలసి వుంది. యుద్ధం మూలంగా ధ్వంసమయిన ప్రతిదానినీ పునరుద్ధరించడమేకాదు మనం ఒక అద్భుతమయిన, ఉజ్వలమైన జీవనాన్ని కూడా నిర్మించాలి."

నాజీ జర్మనీకి వ్యతిరేకంగా 1418 రోజులపాటు సాగిన సోవియట్ యూనియన్ దేశభక్త మహాయుద్ధం ముగిసింది. ఆ విజయంకోసం సోవియట్ ప్రజలు ఎటువంటి మూల్యం చెల్లించారని: 20 మిలియన్‌లమంది చనిపోయారు. 25 మిలియన్‌ల మంది నిరాశ్రయులయ్యారు. 1710 పట్టణాలను, 70 వేలకు పైగా గ్రామాలను, జనావాసాలను నాజీలు ధ్వంసం చేశారు; 32 వేల ఫ్యాక్టరీలను నాశనం చేశారు. దాదాపుగా 100 వేల ప్రభుత్వ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ధ్వంసం చేశారు, దోచుకున్నారు. వారు తాత్కాలికంగా ఆక్రమించుకున్న ప్రాంతాల్లో పాఠశాలలను, ఆసుపత్రులను, గ్రంథాలయాలను, థియేటర్లను, వస్తుప్రదర్శనాలయాలను నేలమట్టం చేశారు.

ఇటువంటి భయంకరమయిన, దారుణమయిన అనుభవం ఏ దేశానికీ సంభవించలేదు. విదేశాల్లోని శత్రువులు ఇలా వ్యాఖ్యానించేరు: సోవియట్లు ఈ శిధిలాలనుంచి లేచి బైటపడలేరు. ఒకవేళ లేచి నిలబడగలిగినా వాళ్ళకి ఎంతకాలం పడుతుంది? 20 ఏళ్ళు, 30 ఏళ్ళు?

ఇటువంటి వ్యాఖ్యానాలు అర్థరహితమని రుజువైంది. కేవలం రెండున్నర సంవత్సరాల్లో దేశం యుద్ధ పూర్వపు ఉత్పత్తి స్థాయిని చేరుకుంది. పారిశ్రామిక కర్మాగారాలను పునరుద్ధరించడం జరిగింది; పట్టణాలు, గ్రామాలు తిరిగి నిర్మాణమయ్యాయి. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, కొమ్సొమోల్ సభ్యులు ఈ పోరాటంలో అగ్రభాగాన వున్నారు.

---

1. రష్యన్ మహాకవి అలెగ్జాండర్ పుష్కిన్ (1799-1837) చదయెవ్‌కి అనే కవితలో ఒక చరణం.

స్టాలిన్‌గ్రాడ్ విముక్తి అయిన వెనువెంటనే పూర్తిగా శిథిలమయిన ఆ నగరంలో మునిసిపల్, ప్రాంతీయ కామ్సొమోల్ సంస్థల ప్లీనరీ సమావేశం జరిగింది. పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించవలసిందిగా అది యువజనులకు విజ్ఞప్తి చేసింది. యువజనులు ప్రతిస్పందించారు. ఉదాహరణకు, స్టాలిన్‌గ్రాడ్‌కు చాలా దూరంలో వున్న కిరోవ్ పట్టణంలో పట్టణ కామ్సొమోల్ సభ్యుల సాధారణ సమావేశం జరిగింది. ఒకే ఒక సమస్య ఎజెండాలో వుంది: స్టాలిన్‌గ్రాడ్‌కు సాయపడటం. నగర పునరుద్ధరణకు దోహదం కూర్చాలని ఏకగ్రీవంగా ఒక నిర్ణయాన్ని చేయడం జరిగింది. ఇతర నగరాల, ప్రాంతాల కామ్సొమోల్ సంస్థలు ఈ ఉదాత్తమైన చొరవను బలపరిచాయి. ఆ తర్వాత (అది 1943 వసంత కాలం, విజయము యింకా చాలా దూరంలో వుంది.) వై సి ఎల్ కేంద్రకమిటీ స్టాలిన్ గ్రాడ్‌లో పనిచేయడానికి కార్యకర్తల్ని చదువుకుంటున్నట్టు ప్రకటించింది. ఆ సమయములో ప్రావ్దా ఒక వ్యాసం రాసింది. అందులో ఇలా వుంది: "ఒక పక్క యుద్ధంచేస్తూ మరొకపక్క ఒక బృహత్ నిర్మాణ పథకాన్ని అమలు జరుపుతున్న ప్రభుత్వం ఏదీ ప్రపంచ చరిత్ర ఊహకు అందదు. యుద్ధం మూలంగా ధ్వంసమయిన ప్రాంతాల సత్వర పునర్నిర్మాణ పథకం అది. తన వజ్రసంకల్పంతో, కాకలు తీరి విరామమెరుగని సోవియట్ ప్రజలతో సోవియట్ ప్రభుత్వం మాత్రమే, ఇంకా కొనసాగుతున్న యుద్ధ పర్యవసానాలను నిర్మూలించ సాగింది."

పర్యవసానాలు చాలా దారుణంగా వున్నాయి. కామ్సొమోల్ సభ్యురాలు తస్యా పెత్రొవా శిథిలమయిన స్టాలిన్‌గ్రాడ్‌కు మొదట వచ్చిన వ్యక్తుల్లో ఒకరు. ఆమె తన స్నేహితురాలికి ఇలా రాశారు: మొదట మేము ఆ నగరాన్ని చూసినప్పుడు, అక్కడ దేనిని పునరుద్ధరించాలో మాకు ఏమీ అర్థం కాలేదు; ప్రతిదానినీ పునాదుల స్థాయినుంచి నిర్మించాల్సి వుంది. ప్రతి ఇల్లు, ప్రతి భవనం నేలమట్టమయింది. "అయినా, పిల్లల్లారా! మీరు వీటిని పునర్నిర్మించగలరు" అని ఎవరైనా చెబితే మాలో ఎవ్వరూ తిరిగి వెళ్ళిపోరు."

23 వేలమంది యువతీ యువకులు స్టాలిన్‌గ్రాడ్ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామ్సొమోల్ పాల్గొన్న అఖిల యూనియన్ నిర్మాణయోజన అదొక్కటే కాదు. వై సి ఎల్ నుంచి పంపిన కార్మికులు 15 ప్రాచీన రష్యన్ పట్టణాల పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరిశ్రమల పునరుద్ధరణ కూడా ఏకకాలంలో సాగింది. దొనెత్స్క్ బొగ్గు గనిలో యువ నిర్మాణ కార్మికుల కృషి ఫలితంగా 1949 నాటికి ఆ ప్రాంతంలో బొగ్గు తవ్వకం యుద్ధపూర్వపు స్థాయిని చేరుకుంది.

మొదట టన్ను బొగ్గు బైటకు రావడానికి ముందు బ్రహ్మాండమయిన కృషి జరపవలసి వచ్చింది. నీటితో మునిగిపోయిన బొగ్గుగని నుంచి 650 మిలియన్ టన్నుల నీటిని బైటకు తోడవలసివచ్చింది. ఇక్కడ ప్రతి దశలో ధైర్యసాహసాలు, ఆత్మ విగ్రహం అవసరమైంది.

గనుల పునరుద్ధరణ కార్యక్రమంలో యువతీ యువకులు చెట్టాపట్టాలు వేసుకొని పనిచేశారు. వందలాది మహిళా బ్రిగేడ్‌లు గనులలో దిగి పురుషులతోబాటు సమానంగా పనిచేశాయి.

1946 ఆరంభంలో సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ "1946-1950 సంవత్సరాలకు జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, పునరావాసం కోసం పంచవర్ష ప్రణాళికపై చట్టాన్ని" ఆమోదించింది. 4వ సోవియట్ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. వైసియల్ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆమోదం పొందిన తీర్మానం యిలా వుంది: "ప్రస్తుతం కామ్సొమోల్ కర్తవ్యం ఉన్నత స్థాయి సోషలిస్టు పోటీ ప్రాతిపదికపై పంచవర్ష ప్రణాళిక అమలులో మన దేశ యువజనులందరినీ సమీకరించేందుకు బోల్షివిక్ పార్టీ నాయకత్వాన పనిచేయడం.... సమస్త యువజనులందరికీ ప్రతికామ్సొమోల్ సభ్యుడు ఒక ఆదర్శం కావాలి. పరిశ్రమలలో, రవాణాలో, వ్యవసాయంలో, యింకా యితర సోషలిస్టు నిర్మాణ రంగాలలో నూతన పంచవర్ష ప్రణాళిక చరిత్రాత్మక కర్తవ్యాలను నిర్వర్తించడానికి తమ శ్రమ నిస్వార్థపూరితంగా వినియోగించాలి."

యువజనులకు అనుసరణీయమైన ఉదాహరణలు యిటువంటివి అనేకం వున్నాయి. 1946లో ఒరేఖొవొ-జ్యూవొ పట్టణానికి చెందిన కామ్సొమోల్ సభ్యురాలు మరియు వొల్కొవ పేరు దేశమంతటా చిరస్థాయిగా నిల్చిపోయింది. ఆమె పనిచేస్తున్న ఫ్యాక్టరీలో యువ మహిళా నేత కార్మికులు నాలుగు నేత మగ్గాలపై పనిచేస్తోంటే "మనం యింకా ఎక్కువ మగ్గాలమీద పనిచేయలేమా? అలా ఆదా అయిన సమయాన్ని వేరే పనులకు వినియోగించవచ్చుకదా" అని అడిగింది. తనకు మరో రెండు మగ్గాలు యివ్వమని అడిగింది. ఆ తర్వాత మరో రెండు మగ్గాలు. చివరకు ఆమె ఒకే సమయంలో 16 మగ్గాలు పనిచేయించడం మొదలుపెట్టింది. ఈ అద్భుత కృత్యం అనేక యువ నేత కార్మికురాళ్ళ దృష్టిని ఆకట్టుకుంది. సంవత్సరాంతానికి 12 వేల మంది యువ జౌళి కార్మికులు ఏకకాలంలో అనేక మగ్గాలమీద పనిచేయడం నేర్చుకున్నారు.

పారిశ్రామిక రంగంలోని అన్ని శాఖల్లో అన్ని రిపబ్లిక్కుల్లో కామ్సొమోల్ సభ్యులు అత్యున్నత ఉత్పాదక శ్రామిక కృత్యాలను ప్రదర్శించారు. "పంచవర్ష

ప్రణాళికను నాలుగు సంవత్సరాల్లోనే పూర్తి చేద్దాం" యువజనులలో బహుళ ప్రచారం పొందిన నినాదం అది.

1948లో కామ్సొమోల్‌కు, యుద్ధకాలంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణంలో క్రియాశీలంగా పాల్గొన్నందుకుగాను ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం లభించింది.

కొత్త భూముల అభివృద్ధి

యుద్ధానంతరం తొలి సోవియట్ పంచవర్ష ప్రణాళికను నాలుగు సంవత్సరాల మూడు మాసాల్లో పూర్తిచేయడం జరిగింది. రెండవ ప్రణాళిక నాలుగు సంవత్సరాల నాలుగు మాసాల్లో పూర్తి అయింది. 1953 నాటికి పారిశ్రామికోత్పత్తి యుద్ధ పూర్వపు స్థాయితో పోల్చితే 152 శాతం పెరిగింది. అయితే వ్యవసాయ రంగం నెమ్మదిగా అభివృద్ధి చెందింది. ఇది ఆ సమయానికి నాలుగు శాతం మాత్రమే అభివృద్ధి చెందింది. వ్యవసాయ రంగంపై యుద్ధం తీసిన దెబ్బ తాలూకూ ప్రభావం యింకా కొనసాగుతూనేవుంది. నాజీలు 70 వేల గ్రామాలను, జనావాసాలను నాశనం చేశారు; 100 వేల ప్రభుత్వ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను దోచుకున్నారు. మూడువేల యంత్రాల, ట్రాక్టర్ స్థావరాలను నేలమట్టం చేశారు. 17 మిలియన్ల పశువులు చనిపోయాయి. సాగుబడి ప్రాంతం 1913 సంవత్సరం స్థాయికి పడిపోయింది.

ధాన్యం సమస్య ప్రత్యేకించి చాలా తీవ్రంగా వుంది. దేశంలో సగటు ధాన్యం పంట హెక్టారుకు 9 సెంట్నర్లు మించలేదు. 1953 సంవత్సరంలోనే 32.4 మిలియన్ టన్నుల రొట్టె ఖర్చుఅయింది. ఉత్పత్తి చేసినదానికన్నా 1.3 టన్నులు ఎక్కువ ధాన్యాన్ని విదేశాలనుంచి కొనుగోలు చేయవలసివచ్చింది.

దేశ తూర్పు ప్రాంతంలోని బీడు భూముల్ని వినియోగంలోకి తీసుకురావడం ద్వారా సాగుబడి భూముల్ని ఎక్కువ చేయడం యీ సమస్య పరిష్కారానికి మార్గం.

వచ్చే రెండు సంవత్సరాల్లో అదనంగా మరో 13 మిలియన్ హెక్టార్ల భూమిని పెంపొందించాలన్న పార్టీ నిర్ణయాన్ని యువజనులు ఉత్సాహభరితంగా నిర్వర్తించారు. 1954 ఫిబ్రవరి మధ్యభాగంలో మాస్కోలో రెండు సమావేశాలు జరిగాయి. బీడు భూముల అభివృద్ధిలో పాల్గొనే విషయంమీద చర్చలు జరిగాయి. విఖచెవ్ ఆటో ప్లాంట్‌లో పనిచేస్తున్న యువ కార్మికులు పార్టీ విజ్ఞప్తికి ముందుగా ప్రతిస్పందించారు. తమను బీడు భూములున్న ప్రాంతాలకు పంపవలసిందిగా ఎన్నో దరఖాస్తులు వచ్చాయి. కొమ్సొమోల్ కమిటీ ప్రత్యేక సమావేశంజరిపి దరఖాస్తులను పరిశీలించడానికి గంటలు

తరబడి పట్టింది. ఆ కర్మాగార కార్మికులు ప్రావ్దాలో యిలా రాశారు: "కమ్యూనిస్టుపార్టీ సోవియట్ ప్రభుత్వ విజ్ఞప్తిని పురస్కరించుకొని మేము సుదూర ప్రయాణానికి బయలు దేరుతున్నాం. రాజధానిలోని యితర కర్మాగారాల్లోని కార్మికులు మమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారని మేము విశ్వసిస్తున్నాం ...."

1956 సంవత్సరాంతానికి కొమ్సొమోల్ 350 వేలమంది కార్యకర్తల్ని బీడు భూముల ప్రాంతాలకు పంపింది.

వీరిలో అన్ని యూనియన్ రిపబ్లిక్కుల, 102 జాతుల ప్రతినిధులంతా వున్నారు. బీడు భూముల పథకం అంతర్జాతీయతావాదానికి ఒక పాఠశాలగా రూపొందింది; దేశం నలుమూలలనుంచి రైతులు యిక్కడకు వచ్చారు; తమ అనుభవాలను, నైపుణ్యాలను వినియోగంలో పెట్టారు.

బీడు భూముల్లో ధాన్యాన్ని పండించడం ఏమంత తేలికకాదు. కార్యకర్తలు ఎన్నో యిబ్బందులకు లోనుకావల్సివచ్చింది.

అయితే బీడు భూములకు వచ్చినవారు ఎంతో ధైర్యవంతులు, పట్టుదల గలవారూను; ఆ భూముల్ని పెంపొందించడానికి ఎటువంటి యిబ్బందులనైనా అధిగమించడానికి వారు సిద్ధపడివున్నారు. శతాబ్దాల తరబడి ఒక్కసారికూడా దున్నని ఈ భూముల్ని దున్ని, ధాన్యం పండించి, యిక్కడ నూతన పట్టణాలను నిర్మించాలన్న కృతనిశ్చయం వారిలో తొణికిసలాడుతూ వుండేది.

ఆ బీడు భూముల్లో ఎంతోమంది శ్రామిక వీరకృత్యాలను నిర్వర్తించారు. 30 వేల మంది యువజనులకు బీడు భూముల అభివృద్ధికి కూర్చిన దోహదానికిగాను అనేక ఆర్డర్లు, పతకాలు లభించాయి; 262 మందికి సోషలిస్టు శ్రమవీర బిరుదులు లభించాయి.

బీడు భూముల్లో సామూహిక విద్యార్థి దళాలతోబాటు నూతన దేశభక్త యువజన ఉద్యమాలు పెంపొందాయి. మాస్కో విశ్వవిద్యాలయ భౌతికశాస్త్రానికి చెందిన 339 మంది విద్యార్థులు వీటికి ఆద్యులు, వీరు 1959 లో వేసవి సెలవుల సమయంలో బీడు భూములకు వెళ్ళారు. ఈరోజుల్లో ప్రతి వేసవిలో 800 వేలమంది విద్యార్థి కార్యకర్తలు దేశంలోని ముఖ్యమైన నిర్మాణ ప్రాజెక్టులవద్ద పనిచేస్తుంటారు. అవి ముఖ్యంగా వ్యవసాయం, సేవారంగాలకు చెందివుంటాయి.

ఈనాడు, వ్యోమగాములు రూఢిగా పేర్కొన్నట్టుగా, బీడు భూముల క్షేత్రాలను రోదసినుంచి స్పష్టంగా చూడవచ్చు. ఇందులో ఆశ్చర్యమేమీలేదు. సాగుబడి ప్రాంతం దాదాపుగా 42 మిలియన్ హెక్టార్లు ఉంది. ఇక్కడ ధాన్యం బాగా పండు

తుంది. ఉన్నత నాణ్యంగల గోధుమ పండుతుంది. ఇతర వ్యవసాయ పంటలుకూడా యిక్కడ పండుతాయి.

ఒకనాటి నిర్జన స్టెప్పీ ప్రాంతాల్లో భారీ క్షేత్రాలు నిర్మాణమయ్యాయి; వందలాది కిలోమీటర్ల రోడ్లను వేయడం జరిగింది.

బీడు భూముల్లో కామ్సొమోల్ సభ్యులు నివసించిన మొదటి గుడారాన్ని ప్రభుత్వ విప్లవ వస్తునిలయానికి ఎప్పుడో తీసుకువచ్చారు.

ఆల్తాయి భూభాగంలో "కామ్సొమోల్ స్కి" ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో ఒక సిమెంట్ వేదిక మీద ఒక ట్రాక్టరు నిలబెట్టి వుంది. ఇది వారి శ్రమకు చిహ్నంగా అలా వుంచారు. ఆ గుడారాల్లో పుట్టిన పిల్లలు యిప్పుడు పెద్ద వారయ్యారు. ఒక నూతన తరం కామ్సొమోల్ సభ్యులు ఆ బీడు భూముల్లో పెరిగి పెద్దదైంది. 1956లో కామ్సొమోల్‌కు, బీడు భూముల అభివృద్ధిలో కామ్సొమోల్ సభ్యులు జరిపిన నిస్వార్థ శ్రమకు గుర్తింపుగా ఆర్డర్ ఆఫ్ లెనిన్‌ను ప్రదానం చేయడం జరిగింది.

ఈనాటి కొమ్సొమోల్ : నిరంతరం మార్పులు సంభవిస్తున్నా ఎప్పుడూ ఒకేలా వుండేది

సోషలిస్టు విప్లవ విజయం కోసం సాయుధ పోరాటం, యుద్ధంమూలంగా ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ పునరావాసం, అభివృద్ధి, పారిశ్రామికీకరణ, సమష్టి వ్యవసాయీకరణ, సాంస్కృతిక విప్లవం.

కొమ్సొమోల్ చరిత్ర గురించి ఎవరైనా సంక్షిప్తంగానైనా తెలుసుకుంటే ఒక విషయం స్పష్టమవుతుంది: పార్టీ తీసుకున్న ప్రతి ముఖ్యమైన నిర్ణయానికి కొమ్సొమోల్ తన సొంత చొరవతో ప్రతిస్పందించింది. 1918 లో కొమ్సొమోల్ తన సభ్యులను సమీకరించి యుద్ధరంగానికి పంపినప్పుడు జరిగిందదే. తొలి సోవియట్ పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణానికి, తొలి సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకు కొమ్సొమోల్ సభ్యులు 20, 30 దశకాలల్లో సాయపడినప్పుడూ జరిగిందిదే; సైబీరియల్ సభ్యులు తమ దేశాన్ని పరిరక్షించుకొనడానికి 1914లో ఉద్యమించినప్పుడూ జరిగిందదే; వేలాదిమంది యువజనులు బీడు భూములున్న ప్రాంతాలకు 1954లో వెళ్ళినప్పుడూ జరిగిందదే. ఇప్పుడు కూడా జరుగుతున్నదదే. దానిసేవలకు గుర్తింపుగా 1968 లో కొమ్సొమోల్‌కు అక్టోబర్ విప్లవ ఆర్డర్ లభించింది. మొదటి అఖిల రష్యన్ కార్మిక, కర్షక యువజన లీగ్‌లకాంగ్రెస్ ప్రతినిధులు తీర్మానంలో యిలా ప్రకటించారు: "కమ్యూనిజం కన్నా మాకు వేరే యితర కార్యక్రమం ఏదీ వుండబోదు." లెనినిస్టు కొమ్సొమోల్ తీసుకున్న నిర్ణయం యిది. భవిష్యత్తులో కూడా దీని వైఖరి యిదే.

....1974, సైబీరియాలో బైకాల్-ఆమూల్ రైలుమార్గం (బామ్) నిర్మాణంపై పార్టీ, సోవియట్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నాయి. ఈ రైలుమార్గం పొడవు 3200 కిలోమీటర్లు. కొద్ది రోజులకే సైబీరియల్ కేంద్ర కమిటీకి కొమ్సొమోల్ సభ్యుల నుంచి 150 వేల దరకాస్తులు వచ్చాయి ఆ రైలుమార్గంలో పనిచేస్తామంటూ, ఈ అంకెలు అసలు కార్యకర్తల సంఖ్యను తెలియజేయదు : సగం దరకాస్తులు కార్మికుల

బృందాలు పంపాయి. వీటిలో ఐదోవంతు "కుటుంబ" దరకాస్తులు అంటే భార్యా భర్తలు యిద్దరూ దరకాస్తులు పంపారన్నమాట.

ప్రాజెక్టు ప్రాధాన్యం, యావత్తు దేశానికి దాని ప్రాముఖ్యాన్నిబట్టి యువ కార్మికులు ఆకర్షితులవుతుంటారు; అటువంటి ప్రదేశాల్లో వీరి శారీరకశ్రమ, పరిజ్ఞానం, ఉత్సాహం అవసరం అవుతుంటాయి.

1932లో యువకార్మికుల తొలిదళం, దూర ప్రాచ్యంలోని అమూర్ నదీతీరాన అడుగుపెట్టింది. ఆ దుర్గమమైన తైగాలో వీరు ఒక కొత్త పట్టణాన్ని నిర్మించారు. దీని నిర్మాతల గౌరవార్థం "కామ్సొమోల్‌స్కి--అన్-అమూర్" అని పేరు పెట్టారు.

1986. 'కామ్సొమోల్‌స్కి--అన్-అమూర్ కు 100కిలోమీటర్ల దూరంలో తైగా ప్రాంతంలో వున్న నిజ్నితంచొవ్‌స్కాయి అనే చిన్న గ్రామంలో భారీ క్రాస్-కంట్రీ వాహనాలు అడుగుపెట్టాయి. ఇవి తమవెంట సరకులను, పరికరాలను తెచ్చాయి. దేశ పటములో యీ చిన్న, నూతన గ్రామం కోసం వెతకడం అనవసరం. మంచు ప్రాంతంగుండా ఒక రహదారి, కలపను రవాణా చేయడానికి నేరోగేజ్ రైలు మార్గం వున్నాయంతే. అనేక రోజుల తర్వాత 'కామ్సొమోల్ లెత్స్ ప్రియముర్య' అనే కామ్సొమోల్ దళానికి చెందిన యువ నిర్మాతలు యీ గ్రామానికి వచ్చి పని మొదలు పెట్టారు. ఎత్తయిన అపార్టుమెంట్ భవనాలతో, నైట్రిక్ ఎరువులు ఉత్పత్తిచేసే ఒక ప్రధాన ఫ్యాక్టరీతో సముద్రపు నావలు, నదులలో ప్రయాణించే నావలు లంగరు వేసే ఒక రేవుతో ఒక నూతన నగరం యిక్కడ నిర్మాణమవుతుంది. ఆసక్తికలిగించే సమాచారం: 55 సంవత్సరాల క్రితం యీ చిన్న నిజ్నెతంచొవ్‌స్కాయి భావి కామ్సొమోల్‌స్కి--అన్-అమూర్‌కు ఒకఅభ్యర్థి. అయితే ప్రకృతి పరిస్థితులమూలంగా, నిర్మాణప్పని అక్కడ ఆ కాలంలో ప్రారంభంకాలేదు. ఈనాటి కామ్సొమోల్ సభ్యులు, ఆధునిక నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానంతో యీ కఠిన ప్రాంతాలను లొంగ దీయాలని నిర్ణయించారు.

....1935 ఆగస్టులో ఒక రోజున, దోన్రాస్‌లోని 'సెంట్రల్-ఇర్మినో' గనిలో కామ్సొమోల్ విభాగంలో పనిచేసే అలెక్సీ స్తఖనొవ్, గని కార్మికులు ఉపయోగించే పారతో ఒక షిఫ్టులో 102 టన్నుల బొగ్గు తవ్వితీశాడు. అది ఆయన కోటాకు 14 రెట్లు ఎక్కువ. తన పనిని పునర్వ్యవస్థీకరించడం ద్వారా సైఖనొవ్ దేశవ్యాపితంగా అత్యున్నత ఉత్పాదక శ్రామిక ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఈనాడు దేశ యువకులు ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకువెడుతున్నారు. అయితే యిప్పుడు ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజయాల ప్రాతిపదికపైన యీఆశయాన్ని ముందుకు తీసుకువెడతారు.

కొమ్సొమోల్, పెరిస్త్రోయిక

ఒక సంవత్సరం తర్వాత మరొక సంవత్సరం. ఒక దశాబ్దం తర్వాత మరొక దశాబ్దం, వైసియల్ భవితవ్యం ప్రజల భవితవ్యంతోను, దేశ భవితవ్యంతోనూ ముడి పడివుంది. గడచిన సంవత్సరాల్లో ఘటనల క్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈనాడు ఆ పట్టికలోని లోపాలను బైటకు తీస్తున్నారు; 'కనపడకుండాపోయిన పుటలను' దానికి చేర్చుతున్నారు.

ఒక తరం తర్వాత మరొకతరం పాఠశాలలో మొదటిరోజునుంచి కొమ్సొమోల్ నైతిక స్వచ్ఛతకు, నిస్వార్థ బుద్ధికి ప్రతిరూపం అని, అవసరమైతే, భవిష్యత్తుకోసం తనను తాను ఆత్మార్పణ చేసుకొనడానికి సిద్ధంగా వుంటుందని మనకు బోధించారు. కొమ్సొమోల్ పట్ల మన భావనలో కులం. అనుభవం ఎటువంటి మార్పులు చేస్తుందో తెలియదు కాని, ఆ భావన మాత్రం చాలవరకు మార్పు లేకుండా వుండిపోతుంది.

1985లో సి పి యస్ యు కేంద్ర కమిటీ మార్చి, ఏప్రియల్ ప్లీనరీ సమావేశాలు, సోవియట్ సమాజంలో గుణాత్మకంగా ఒక నూతన దశను సాధించడానికి మౌలికంగా ఒక సోషలిస్టు అభివృద్ధిదశను ప్రారంభించాయి. పెరిస్త్రోయిక సోషలిజాన్ని ఆధునికీకరించే సాధనం; ఒక ఆధునిక సోషలిజం నమూనాకు నూతన సోషలిస్టు కుటుంబ రూపాలకు అదొక మార్పు.

ఈ పరిణామక్రమం వేగాన్ని పుంజుకుందోంది. యువజనుల ప్రయోజనాలపట్ల యిది ప్రజల గౌరవాన్ని మరింత యినుమడింపజేసింది. వారి అవసరాల, యావత్తు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలుగా పరిగణించడం జరుగుతోంది.

అంతేకాదు, యువజనులు, వారి అగ్రగామి అయిన లెనినిస్టు కొమ్సొమోల్, సమాజ పునర్నవీకరణలో ఒక ముఖ్యమైన శక్తిగా, భారీఎత్తున పనిచేయగలిగిన స్తోమత గల శక్తిగా పరిగణించడం జరుగుతోంది. 35 మిలియన్ల మంది యువతీ యువకులు సోవియట్ యూనియన్ జాతీయ ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్నారు. పరిశ్రమలలో, నిర్మాణంలో, వాణిజ్యం, సేవారంగాలలో సగానికిపైగా కార్మికులు 30 ఏళ్ళలోపువారే; వ్యవసాయ రంగంలో పనిచేసేవారిలో 44 శాతం మంది వారి వయస్సు 30 ఏళ్ళలోపే.

సోషలిజానికి, పెరిస్త్రోయికా దశలో ప్రత్యేకించి సోషలిజానికి పటిష్టమైన కామ్సొమోల్ అవసరం. యువజన ప్రపంచంలో సంభవిస్తున్న పరిణామక్రమాలను పరిశీలించడం, గత అనుభవాలను పరిగణనలోకితీసుకుని వాటిని పరిశీలించడం ఎంతైనా ఆవశ్యకం.

ఈనాడు సమాజంలో ఏర్పడుతున్న పరిస్థితుల దృష్ట్యా యింగితజ్ఞానం, చైతన్యం, నైతికశక్తి నూతన స్థానాలను సంపాదించుకుంటున్నది; విప్లవ మార్పుల అగ్రశ్రేణిలోకి యువజనులను సమీకరిస్తోంది.

లెనినిస్టు కామ్సొమోల్ దైనందిన కార్యకలాపాలు, దీని నిర్మాణ విధానాలూ ఏ రంగంలోనూ ఎవరి నియంత్రణలోనూ లేవు. అది రాజకీయ, సామాజిక, ఆర్థిక లేదా సాంస్కృతిక రంగమైనా సరే.

సి పి యస్ యు 27 వ మహాసభలో (1986) ఒక యువజన కార్యక్రమాన్ని రూపొందించారు; ఆ తర్వాత జరిగిన సి పి యస్ యు కేంద్ర కమిటీ విస్తృత సమావేశాల్లోనూ రూపొందించడం జరిగింది. దేశంలో అమలుజరుపుతున్న సంస్కరణల మౌలికసారం యువజనులను, పెంపొందుతున్న తరాన్ని ఉద్దేశించినది. మన ఉమ్మడి కృషిమూలంగా ఎక్కువగా ప్రభావితమయేది యువజనులేకదా.

ఈనాడు యువజనులపై తీసుకొను విధానాల అంతస్సారం ఏమిటి? ప్రశ్నకు సంక్షిప్తంగా సమాధానం లేదు. అయితే అత్యంత ముఖ్యమైన అంశాలను పేర్కొనడానికి మేము ప్రయత్నిస్తాం.

మిహాయిల్ గోర్బచేవ్ మాటల్లో అత్యంత ముఖ్యమైనది ప్రజలను జాగృతం చేయడం, యువజనుల సామాజిక కార్యకలాపాలను పెంపొందించడం.

సోషలిజం సాధించిన అత్యంత ముఖ్యమైన విజయం ఏమంటే ప్రజలకు తమ భవిష్యత్తులో విశ్వాసం వుండటం. పటిష్టమైన సామాజిక విధానాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా ఆ భావాన్ని పటిష్టం చేయడమే నూతన వైఖరుల్లోని ఉద్దేశం. ఒక యువకుని వర్తమానం, భవిష్యత్తు చాలావరకు దేశ వర్తమానం, భవిష్యత్తుతో ముడిపడి వుంటుంది. మీ కర్మాగారం లేదా సంస్థ విజయవంతంగా వుంటే, మీరు విజయాలు సాధిస్తారనే అర్థం, దేశం సుభిక్షంగా వుంటే, మీరు సౌభాగ్యవంతంగా వుంటారు.

పార్టీ వేదిక వెనుకగల ఉద్దేశం ఏమంటే, ప్రతి యువకునికి, యావత్తు యువతరపు పౌర బాధ్యతను ఉన్నత స్థాయికి తేవడమే; అటువంటి బాధ్యత ప్రత్యేకించి సోషలిస్టు సమాజంలో, సాంఘికంగా న్యాయసమ్మతమైన సమాజంలో అవశ్యకత ఎంతైనా వుంది.

కొమ్సొమోల్ మాటేమిటి? సి. పి. యస్ యు. కేంద్ర కమిటీ(1985) ప్లీనరీ సమావేశం తొలి మాసాల్లో, ఆ తర్వాత, సమాజంలో ప్రధానమైన మార్పులు సంభవించడం ప్రారంభించిన కాలంలో అనేక కొమ్సొమోల్ సంస్థలు, యువ జనులు ఉదాసీనంగా వున్నట్టు అనిపించింది. తొలి చూపుకు యిది వింతగా అని పించవచ్చు. యువజనులు కొత్త విషయాలకు మిగతావారికన్న ముందుగా ప్రతి స్పందిస్తారు; వీరు గత అనుభవాల భారంతో కృంగిపోయారు; వీరు సులభంగా మార్పులకు అనుగుణంగా మారగలరు.

అయితే సమస్య ఏమిటి? కొమ్సొమోల్ అభివృద్ధి సంవత్సరాల్లో ఎదు రైన వైరుధ్యాలు ఏమిటి?

పౌర, రాజకీయ యువజన సంస్థల ఆవశ్యకతలకు, వాస్తవానికి మధ్య వైరుధ్యాలు, గత 10-15 సంవత్సరాలుగా పత్రాల్లో పేర్కొన్న హక్కులు, కర్త వ్యాలు వుత్తుత్తి మాటలుగానే మిగిలిపోయాయి; అవి వాస్తవ రూపం దాల్చలేదు సరికదా ఒక విధమైన అనిర్దిష్ట భావనలుగా మారాయి. నూతన భావనలు ఫలించక పోవడం వలన కొమ్సొమోల్ ప్రతిష్ట దెబ్బతింది. నాయకులను బలహీనపర్చింది, యువ నాయకులకు దూరమైంది; మందకొండితనం, పరిస్థితులను న్యాయబద్ధంగా విశ్లేషించడానికి భయపడడం, మార్పులు తేవడానికి భయపడడం— యివన్నీ రోజు వారీ హడావిడిగా, వ్యవహార సరళిలో జరిగే కార్యకలాపాల వెనుక వున్న కఠోర సత్యాలు.

రోజువారీ వ్యవహారాల్లో మరొక వైరుధ్యం మరింత స్పష్టంగా కనిపిస్తోంది: అంతకంతకూ విస్తరిస్తున్న యువజనుల ప్రయోజనాలు, నూతన విషయాలపట్ల వారి ఆకర్షణ, కొమ్సొమోల్ సంస్థలకు గల పరిమిత అవకాశాలు, దశాబ్దాలతరబడి మార్పులేని పని రూపాలు— వీటి మధ్యగల వైరుధ్యం. కొమ్సొమోల్ కమిటీ లకు, యువజనులకు మధ్య ఒక చిన్న పలుచని పారదర్శకమైన అడ్డుగోడ ఏర్ప డింది. పైకి చూడడానికి అంతా సవ్యంగా వున్నట్టువుంటుంది. కానీ అడ్డుగోడ అంటూ ఏర్పడింది.

వై.సి.యల్ 20 వ మహాసభకు పూర్వం ఎన్నికల సమావేశాలు జరిగినప్పుడు పరిస్థితిలో సమూలమైన మార్పు వచ్చింది.పనిలో లోపాలు,వాటికి కారణాలను కొమ్సొ మోల్ ఈసమావేశాల్లో,సదస్సుల్లో,మహాసభల్లో చర్చించడం జరిగింది.లీగ్ నాయకత్వం విమర్శకు గురైంది, అదేవిధంగా స్థానిక కొమ్సొమోల్ సంస్థలు కూడా విమ ర్శకు గురయ్యాయి. సమాజంలో డెమొక్రాటిక్ ధోరణులకు స్వల్ప ప్రతిఘటన

చూపినందుకు, బ్యురాక్రటిజం. మిస్ మేనేజిమెంట్ దుష్ప్రభావంనుంచి యువజనులను పరిరక్షించనందుకు యీ విమర్శనలు వచ్చాయి.

కామ్సొమోల్‌కి పెరిస్త్రోయికా ఎలా వర్తిస్తుందో, దాని అర్థమేమిటో వై.సి.యల్ కేంద్ర కమిటీకి యింకా బోధపడలేదు. అసలు అటువంటి భావన ఏదీ కేంద్ర కమిటీలో పెంపొందలేదు. 1987, ఏప్రిల్ 15 నుండి 18 వరకు జరిగిన మహాసభపై పెట్టుకున్న ఆశలను అది వమ్ము చేయలేదు. ఇప్పుడు కొంతకాలం గడిచింది కాబట్టి కొన్ని నిర్ధారణలు చేయడానికి అవకాశం వుంది; కామ్సొమోల్ మహాసభ కామ్సొమోల్ నిబంధనల ప్రకారం జరిగింది; అన్ని పరిస్థితులను ఇది లోతుగా విశ్లేషించింది; యువజనుల ప్రపంచంలో వస్తున్న పరిణామక్రమాలను, కామ్సొమోల్‌కు, సమాజానికి మధ్యగల సంబంధాలను యిది ప్రగాఢంగా విశ్లేషించింది.

వ్యవహార సరళితో కూడిన సామర్థ్యం, బాహాటత, సూత్రబద్ధమైన వైఖరి మహాసభకు లక్షణ బూతంలో వున్నాయి. మహాసభ వేదిక అందరకూ స్వాగతం పలికింది.

వక్తల జాబితాను ఎవరూ ముందుగా తయారు చేయలేదు. అంతేకాదు, కొన్ని ప్రసంగాల్లో కామ్సొమోల్ కార్యకలాపాలకు సంబంధించిన పూర్తి కార్యక్రమాలు వున్నాయి. మొత్తం 1500 ప్రతిపాదనలు చేయడం జరిగింది.

ప్రతి తరానికి ఒక సొంత కర్తవ్యం వుంటుంది. కామ్సొమోల్ సభ్యుల పూర్వపు తరాలు, యావత్తు జాతితోబాటు సోవియట్ ప్రభుత్వాన్ని బలపర్చాయి; నాజీ దురాక్రమణనుంచి దేశాన్ని పరిరక్షించారు; ఒక శక్తివంతమైన పారిశ్రామిక ప్రాతిపదికను సృష్టించారు; ఒక నిజమైన సోషలిస్టు సమాజాన్ని నిర్మించారు. ఈనాడు కామ్సొమోల్ సభ్యుల ముందు నూతన దిగంతలు ఆవిష్కృత మవుతున్నాయి.

ఒక సత్వర సామాజిక, ఆర్థికాభివృద్ధి పంథాను పార్టీ యీనాడు ప్రారంభించినప్పుడు కామ్సొమోల్, యీ చారిత్రాత్మక కర్తవ్య సాధనకు తన యథాశక్తిన కృషి చేస్తోంది. వచ్చే శతాబ్ది ఆరంభంనాటికి సోవియట్ యూనియన్ ఎలా వుంటుంది అన్నది చాలావరకు యువజనులమీద ఆధారపడి వుంటుంది. కమ్యూనిస్టు ఆదర్శాల సరళిలో, సోవియట్ దేశభక్తి, అంతర్జాతీయతా వాదం, ఉన్నత ప్రమాణాల్లో క్రమశిక్షణ, నిర్మాణం, గౌరవ సరళిలో యువతీ యువకులను ప్రబుద్ధం చేయడం తన ముఖ్య కర్తవ్యంగా కామ్సొమోల్ భావిస్తోంది; నూతన

సమాజ నిర్మాణంలో ప్రతి యువకుడు, ప్రతి యువతి క్రియాశీలంగా పాల్గొనేలా చేయడం తన విద్యుక్త ధర్మంగా కొమ్సొమోల్ భావిస్తోంది.

లెనినిస్టు శాంతి విధానం ప్రాతిపదికపై, సి.పి.ఎస్. యు సోవియట్ ప్రభుత్వం అనుసరించే విదేశాంగ విధానం ప్రాతిపదికపై వై సి యల్ అంతర్జాతీయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఈనాడు కొమ్సొమోల్, సోవియట్ యువజన సంస్థలకు 140 దేశాల్లోని, 1350 అంతర్జాతీయ, ప్రాంతీయ,జాతీయ యువజన, విద్యార్థి సంస్థలతో సంబంధాలున్నాయి.

వై. సి. ఎల్ అంతర్జాతీయ కార్యకలాపాల ప్రధాన లక్ష్యం శాంతి పరిరక్షణ కోసం, అణుయుద్ధ నివారణ కోసం పోరాటం జరపటం; ఈ ప్రపంచంలోని విప్లవ, ప్రజాతంత్ర యువజన శక్తులను పటిష్టం చేయడం; సామ్రాజ్యవాద శక్తులను ప్రతిఘటించడానికి సమైక్య యువజన సంఘటనను ఏర్పాటుచేయడం; సామ్రాజ్యవాదానికి, అన్ని రూపాలలోని జాత్యాహంకార, జాతీయ పీడనకు వ్యతిరేకంగా పోరాడుతున్న యువజనులకు సహాయాన్ని అందించడం.

లెనినిస్టు కొమ్సొమోల్ ఎల్లప్పుడూ జాతీయ, సామాజిక విమోచనకోసం పోరాడుతున్న జాతులకు, ప్రపంచంలో యువజనులకు విధేయంగా వుంటుంది; హుంకుం, దురాక్రమణ విధానాలను అనుసరించే సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా వీరు జరిపే పోరాటాన్ని బలపరుస్తుంది.